


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 165 | 09-09-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

## నా వడోదరా అద్భుతం.. ప్రధాని

# మోదీ భావోద్వేగం



వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు

స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు

వడోదరాను మళ్లీ అపరిశుభ్రం కానివ్వబోమని సంకల్పం తీసుకోవాలన్న మోదీ

పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం

మోదీ కార్యక్రమానికి బుక్‌మైషో ద్వారా రిజిస్ట్రేషన్లు.. గంటలోనే సీట్లు ఫుల్

గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "నిన్న నేను ఒక వీడియో చూశాను. నా వడోదరాను చూసి నా ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోయింది. అద్భుతం!" అంటూ నగర ప్రజల భాగస్వామ్యాన్ని కొనియాడారు. తన పర్యటనకు ముందు నగరం మొత్తం ఒక ప్రజా ఉద్యమంలా మారి శుభ్రత కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వార్త 2లో



# ప్రసాద్‌కు సీఎం, డిప్యూటీ సీఎం పరామర్శ

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిశారు. ఈరోజు(మంగళవారం) అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో ప్రసాద్‌ను పరామర్శించారు. నిన్న(సోమవారం) అసెంబ్లీ ఎదుట జరిగిన పరిణామాలపై స్పీకర్‌ను ముఖ్యమంత్రి ఓదార్చారు. ప్రసాద్‌పై వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలపై ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఆవరణలో అధికారులపై దాడుల ఘటనపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మహిళా అధికారుల పట్ల బీఆర్ఎస్ నేతల అనుచిత ప్రవర్తనపై విమర్శలు గుప్పించింది.



పరువునష్టం కేసులో రాహుల్‌కు

## ఎదురుదెబ్బ.. పిటిషన్ కొట్టివేసిన బాంబే కోర్టు

ప్రధాని మోదీపై అనుచిత వాఖ్యలు చేశారన్న ఆరోపణలతో నమోదైన పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీకి ఎదురుదెబ్బ తగిలింది. పరువునష్టం కేసును కొట్టివేయాలంటూ రాహుల్ వేసిన పిటిషన్‌ను బాంబే హై కోర్టు కొట్టివేసింది. దీంతో ఈ కేసుకు సంబంధించిన విచారణ యథావిధిగా కొనసాగనుంది.

2



కేసీఆర్ ఫాంహౌస్ వద్ద హైటెన్షన్..

## కాంగ్రెస్ శ్రేణుల ముట్టడి యత్నం

: గజ్వేల్ నియోజకవర్గంలోని మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు డప్పు చప్పుళ్లతో ఫాంహౌస్ ముట్టడికి యత్నించారు. దీంతో వారిని ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకుంటున్నారు. ఎర్రవెల్లి ఫాంహౌస్ వద్ద వెయ్యి డప్పులతో చావు డప్పు కొడతామంటూ కాంగ్రెస్ నేతలు ఇచ్చిన పిలుపుతో పోలీసులు అలర్ట్ అయ్యారు. కేసీఆర్ ఫాంహౌస్ వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. చెక్‌పోస్ట్‌లు పెట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫాంహౌస్‌కు వస్తున్న కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకుంటున్నారు.

వార్త 2లో



కేసీఆర్ చావును

## కోరుకుంటున్న సీఎం రేవంత్: వేముల ప్రశాంత్ రెడ్డి

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు.

వార్త 2లో

బీఆర్ఎస్ దాడిలో గాయపడ్డ మహిళా

## పోలీసులకు మంత్రి సీతక్క పరామర్శ



2

తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద నిన్న(సోమవారం) బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల దాడిలో గాయపడ్డ మహిళా పోలీసులను మంత్రి సీతక్క పరామర్శించారు. జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను మంత్రికి మహిళా పోలీసు అధికారులు వివరించారు. కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసభ్యంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను అసభ్యంగా తాకారని.. దానికి సంబంధించిన విజువల్స్ చూపించి.. సీతక్కకు మహిళా పోలీసులు ఫిర్యాదు చేశారు. 'మా డ్యూటీలు మేము చేస్తుంటే టీ షర్టులు విసిరేసి మీది మీదికి వచ్చారు.. విధి నిర్వహణలో మేము చాలా ఇబ్బందులు పడ్డాం' అని మహిళా పోలీసులు వివరించారు.



బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై

## ఏకపక్షంగా నిర్ణయం తీసుకునే ఆలోచన మాకు లేదు: స్పీకర్



2

స్పీకర్‌పై తాతా మధు

## వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం కాదు: మహేశ్ గౌడ్

బీఆర్ఎస్ పార్టీని రద్దు చేయాలని మండలిలో తీర్మానం పెట్టామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ మనువాద పార్టీ అంటూ వ్యాఖ్యానించారు.

## ప్రజా ప్రదేశాల్లో ఎమ్మెల్యేలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి: ఎమ్మెల్యే పద్మావతి

హైదరాబాద్,

ప్రజా ప్రదేశాల్లో ఎమ్మెల్యేలు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళ కానిస్టేబుల్ ముందు బీఆర్ఎస్ నేతలు షర్ట్స్ తీయడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ఇతర సంఘాల ప్రతినిధులతో కలిసి మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశామని అన్నారు. సోమవారం అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనపై మహిళా కమిషన్‌కు అర్జీ ఇచ్చామని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆమె మాట్లాడుతూ.. మహిళా పోలీసుల ఎదుట ఎమ్మెల్యేలు షర్టులు విప్పడం ఆమోదయోగ్యం కాదని తెలిపారు. అన్ని ఆధారాలతో మహిళా కమిషన్‌కు వివరాలు సమర్పించామని చెప్పారు. ఎమ్మెల్యేల చర్య మహిళా గౌరవానికి భంగం కలిగించేలా ఉందని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. బాధ్యులైన ఎమ్మెల్యేలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఎమ్మెల్యే పద్మావతి విజ్ఞప్తి చేశారు.



# అంతిమ విజయం సత్యానిదే

### ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు

### యువత మాత్రం సత్యమార్గంలో ప్రయాణిస్తోంది

### ప్రధాని మోదీ

**ఇంటర్నెట్ డెస్క్:**

అసత్యాల ప్రతిధ్వనిని సత్యం జయిస్తుందని ప్రధాని మోదీ తాజాగా వ్యాఖ్యానించారు. గుజరాత్‌లోని వడోదరలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ యువతను ఉద్దేశించి మాట్లాడారు. అసత్యాల ప్రతిధ్వనుల ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. కానీ భారత దేశ యువత మాత్రం సత్యమార్గంలో ప్రయాణిస్తోందని చెప్పారు. తప్పుదారి పట్టించే వారు ప్రతి చోటా తారసపడుతూనే ఉంటారని అన్నారు. అంతకుముందు ప్రధాని వడోదరలో రూ.20 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సభకు పెద్ద ఎత్తున హాజరైన గుజరాత్ యువతను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. 'ఇటీవలే వడోదర, ముంబై మధ్య డబుల్ డెకర్ గూడ్స్ రైలు ప్రారంభమైంది. ఈ రైలు ద్వారా ఒక్క ట్రిప్‌లో 250 ట్రక్కులకు సమానమైన సరకును తరలించవచ్చు. ఇలాంటి సందర్భాల్లో కూడా కొందరు ఎంట్రీ ఇచ్చి విమర్శలు గుప్పిస్తారు. ట్రక్ డ్రైవర్ల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తారు. ట్రక్కుల పరిస్థితి ఏమిటని అంటారు. వాళ్లకు గొణిగేందుకు మరో అంశం దొరికినట్టే' అని ప్రతిపక్షాలకు చురకలు అంటించారు. 2014కు ముందు సరకు రవాణా ప్రత్యేక కారిడార్ నిర్మాణం కిలోమీటరు మేర కూడా ముందుకు సాగలేదని విమర్శించారు.

# నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

### వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు

### స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు

### వడోదరాను మళ్లీ అపరిశుభ్రం కానివ్వబోమని సంకల్పం తీసుకోవాలన్న మోదీ

### పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం

### మోదీ కార్యక్రమానికి బుక్‌మైషో ద్వారా రిజిస్ట్రేషన్లు.. గంటలోనే సీట్లు ఫుల్

**హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి**



గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "నిన్న నేను ఒక వీడియో చూశాను. నా వడోదరాను చూసి నా ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోయింది. అద్భుతం!" అంటూ నగర ప్రజల భాగస్వామ్యాన్ని కొనియాడారు. తన పర్యటనకు ముందు నగరం మొత్తం ఒక ప్రజా ఉద్యమంలా మారి శుభ్రత కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వడోదరాలోని ప్రతి కుటుంబంలో స్వచ్ఛతపై సరికొత్త వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఈ స్వచ్ఛతా స్ఫూర్తిని రాబోయే పండుగలైన గణేశ్ చతుర్థి, నవరాత్రి, దీపావళి వరకు కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఈసారి గణపతి వచ్చినప్పుడు, ఆయన ఆశీస్సులన్నీ వడోదరాపైనే కురుస్తాయని నేను భావిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని కేవలం తాత్కాలికంగా కాకుండా, శాశ్వత పౌర నిబద్ధతగా మార్చుకోవాలని సూచించారు. "ఇప్పుడు మనం ఒక సంకల్పం తీసుకుందాం. వడోదరాను మళ్లీ అపరిశుభ్రంగా మారకుండా చూసుకుందాం" అని గుజరాతీలో ప్రజలను కోరారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (డబ్ల్యూడీఎఫ్‌సీ), కొత్త రైల్వే సేవలు, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, గృహ నిర్మాణం, నీటి సరఫరా వంటివి ఉన్నాయి. వడోదరా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పౌరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా, మోదీ కార్యక్రమానికి 'బుక్‌మైషో' ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్లు నిర్వహించగా, గంటలోనే అందుబాటులో ఉన్న సీట్లన్నీ నిండిపోవడం, మరో 42,000 మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం విశేషం.

# కేసీఆర్ ఫాంహౌస్ వద్ద హైటెన్షన్.. కాంగ్రెస్ శ్రేణుల ముట్టడి యత్నం



**సిద్దిపేట,**

: గజ్వేల్ నియోజకవర్గంలోని మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు డప్పు చప్పుళ్లతో ఫాంహౌస్ ముట్టడికి యత్నించారు. దీంతో వారిని ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకుంటున్నారు. ఎర్రవెల్లి ఫాంహౌస్ వద్ద వెయ్యి డప్పులతో చావు డప్పు కొడతామంటూ కాంగ్రెస్ నేతలు ఇచ్చిన పిలుపుతో పోలీసులు అలర్ట్ అయ్యారు. కేసీఆర్ ఫాంహౌస్ వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. చెక్‌పోస్ట్‌లు పెట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫాంహౌస్‌కు వస్తున్న కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకుంటున్నారు.

**ఫాంహౌస్‌కు బయలుదేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..**

మరోవైపు ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బయలుదేరారు. అసెంబ్లీ నుంచి మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ఆధ్వర్యంలో గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు ఫాంహౌస్‌కు పయనమయ్యారు. కేసీఆర్ చావును కోరుకుంటున్నామంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు, ఫాంహౌస్‌కు వెళ్తోన్న పలువురు బీఆర్ఎస్ నేతలను బొల్లారం చౌరస్తాలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాగ్వివాదానికి దిగారు. 'మా ఇంటికి మేము వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారంటూ' ఫైర్ అయ్యారు. అటు కాంగ్రెస్ నేతలు, ఇటు బీఆర్ఎస్ నేతలు ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు చేరుకుంటున్న నేపథ్యంలో ఏం జరుగుతుందనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

# పరువునష్టం కేసులో రాహుల్‌కు ఎదురుదెబ్బ.. పిటిషన్ కొట్టివేసిన బాంబే కోర్టు

**ఇంటర్నెట్ డెస్క్:**

ప్రధాని మోదీపై అనుచిత వాఖ్యలు చేశారన్న ఆరోపణలతో నమోదైన పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీకి ఎదురుదెబ్బ తగిలింది. పరువునష్టం కేసును కొట్టివేయాలంటూ రాహుల్ వేసిన పిటిషన్‌ను బాంబే హై కోర్టు కొట్టివేసింది. దీంతో ఈ కేసుకు సంబంధించిన విచారణ యథావిధిగా కొనసాగనుంది. రఫేల్ యుద్ధవిమానాల కొనుగోలు ఒప్పందానికి సంబంధించిన వివాదం నేపథ్యంలో ప్రధానిని రాహుల్‌గాంధీ .. 'కమాండర్ ఇన్ థీఫ్' అని పేర్కొంటూ సోషల్‌మీడియాలో, సభలలో వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలపై స్పందించిన బీజేపీ కార్యకర్త మహేష్ శ్రీమల్ పరువునష్టం కింద బాంబే హైకోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కోర్టు రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. దీంతో పరువు నష్టం కేసులో క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను బాంబే హైకోర్టు కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# బీఆర్ఎస్ దాడిలో గాయపడ్డ మహిళా పోలీసులకు మంత్రి సీతక్క పరామర్శ

హైదరాబాద్,

తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద నిన్న(సోమవారం) బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల దాడిలో గాయపడ్డ మహిళా పోలీసులను మంత్రి సీతక్క పరామర్శించారు. జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను మంత్రికి మహిళా పోలీసు అధికారులు వివరించారు. కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసభ్యంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను అసభ్యంగా తాకారని.. దానికి సంబంధించిన విజువల్స్ చూపించి.. సీతక్కకు మహిళా పోలీసులు ఫిర్యాదు చేశారు. 'మా డ్యూటీలు మేము చేస్తుంటే టీ షర్టులు విసిరేసి మీది మీదికి వచ్చారు.. విధి నిర్వహణలో మేము చాలా ఇబ్బందులు పడ్డాం' అని మహిళా పోలీసులు వివరించారు. తాము అధికారంలోకి వచ్చాక అంతు చూస్తామని బెదిరించారని ఆవేదన చెందారు. తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఫొటోలు, విజువల్స్ చూసి కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి డ్యూటీలు చేయాల్సిన అవసరం లేదని కుటుంబ సభ్యుల నుంచి ఒత్తిడి వస్తోందని తెలిపారు. ఈ క్రమంలో మహిళా పోలీసులకు మంత్రి ధైర్యం చెప్పారు. 'ధైర్యంగా ఉండండి మా ప్రభుత్వం అండగా ఉంటుంది. మీ డ్యూటీ మీరు చేయండి. ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదు' అని సీతక్క భరోసా ఇచ్చారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై ఏకపక్షంగా నిర్ణయం తీసుకునే ఆలోచన మాకు లేదు: స్పీకర్

**హైదరాబాద్,**

తాను ప్రజాస్వామిక పద్ధతిలో సభ నడుపుతున్నానని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వ్యాఖ్యానించారు. నిన్నటి సంఘటనతో తాను బీఆర్ఎస్ నేతలకు మైక్ ఇవ్వనని స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) తనకు బీఆర్ఎస్ నేతలు క్షమాపణ చెబుతారని అనుకున్నానని అన్నారు. ఇవాళ అసెంబ్లీలో స్పీకర్ మాట్లాడారు. తనకు క్షమాపణ చెప్పకపోగా బీఆర్ఎస్ సభ్యులు సభను డైవర్షన్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాను మొదటిసారి బీఆర్ఎస్ సభ్యులపై కోప్పడుతున్నానని తెలిపారు. తనను ఎవరూ ఎప్పుడూ ఏం అనలేదని అన్నారు. తానెప్పుడు మీడియా ముందుకు రాలేదని తెలిపారు.

**కేసీఆర్ సభకు రావాలి..**

ఇలాంటి సంఘటనలు తనకు ఎప్పుడూ ఎదురుకాలేదని స్పీకర్ గడ్డం ప్రసాద్ వ్యాఖ్యానించారు. 'నేను చాలా భావోద్వేగంతో ఉన్నాను. ఈరోజు సభను నడిపించలేకపోతున్నా. ప్యానెల్ స్పీకర్‌ను పెట్టి సభ నడిపించాలని కోరాను. మాజీ సీఎం కేసీఆర్ స్వయంగా వచ్చి క్షమాపణ చెప్పాలి. కేసీఆర్ సభకు రావాలి. ప్రతిసారి సభకు ముందు కేసీఆర్‌కి కాల్ చేస్తాను. నా ఆరోగ్యం సహకరిస్తే వస్తానని కేసీఆర్ చెప్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు సభలో సభ్యుడు కాకపోయినా చర్యలు తీసుకునే అధికారం ఉంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై ఏకపక్షంగా నిర్ణయం తీసుకునే ఆలోచన మాకు లేదు. జరిగిన పరిణామాల పట్ల చింతిస్తున్నాను. ప్యానల్ స్పీకర్‌గా కడియం శ్రీహరిని కూర్చోబెడుతున్నాం. తాతా మధు వ్యాఖ్యలతో ఈ రోజు చైర్ లో కూర్చోవాలని లేదు' అని స్పీకర్ గడ్డం ప్రసాద్ పేర్కొన్నారు.

# స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం కాదు: మహేశ్ గౌడ్

**హైదరాబాద్,**

బీఆర్ఎస్ పార్టీని రద్దు చేయాలని మండలిలో తీర్మానం పెట్టామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ మనువాద పార్టీ అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ లాంటి పార్టీ ప్రజలకి అవసరమే లేదని.. ఆ పార్టీ ఆలోచన విధానంలోనే దళిత వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీయే అని అనేకసార్లు రుజువైందన్నారు. భట్టి విక్రమార్క సీఎల్పీ నాయకుడైతే బీఆర్ఎస్ తట్టుకోలేకపోయిందని టీపీసీసీ చీఫ్ అన్నారు. గడ్డం ప్రసాద్ స్పీకర్ అయితే బీఆర్ఎస్ తట్టుకోలేకపోతోందని విమర్శించారు. దళిత స్పీకర్‌ను అధ్యక్ష అని అనలేకనే కేసీఆర్ సభకి రావడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం కాదన్నారు. స్వతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ ఉద్యమంలో దళితుల పాత్ర గొప్పదని అన్నారు. దళితులకు కాంగ్రెస్ పెద్దపీట వేసిందని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



# కేసీఆర్ చావును కోరుకుంటున్న సీఎం రేవంత్: వేముల ప్రశాంత్ రెడ్డి

**హైదరాబాద్,**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చావును కోరుకుంటున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్.. మీడియా ముఖంగా అన్నారని గుర్తు చేశారు. కేసీఆర్ ఇంటిపైన దాడి చేయిస్తామన్నారని తెలిపారు. ఎందుకు ఇంత స్థాయికి దిగజారుతున్నారో? చెప్పాలంటూ అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ ఇంటి వద్ద వెయ్యి డప్పులతో దాడి చేస్తామని శంకర్ అన్నారని తెలిపారు. అది శంకర్ అన్న మాట కాదని.. సీఎం రేవంత్ రెడ్డి అన్నా మాటని వ్యాఖ్యానించారు. వెంటనే శంకర్‌పై చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేశారు. శాసనసభలో ఈ ముఖ్యమంత్రి ఏం మాట్లాడుతున్నారంటూ సీఎం రేవంత్‌పై వేముల ప్రశాంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ బేషరతుగా సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. అసెంబ్లీకి రాకుండా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంపై దాడి చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మగోడువైతే కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోవాలని వేముల ప్రశాంత్ రెడ్డికి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, వేముల వీరేశంపై డీజీపీ చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసీఆర్ చావు గురించి మాట్లాడినందుకు క్షమాపణలు చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

**డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఫైర్**

అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరగాలి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ఆకాంక్షించారు. అందుకు సహకరించడానికి తమ పార్టీ సిద్ధంగా ఉందని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన స్పష్టం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ అధికార కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన మండిపడ్డారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అవినీతిని గత సమావేశాల్లో బయటపెట్టామని గుర్తు చేశారు. శిఖండిలా కడియం శ్రీహరిని ముందు పెట్టి రాజకీయాలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై నిప్పులుచెరిగారు. మమ్మల్ని సభ లోపలికి రానివ్వకుండా తమపైనే కేసులు పెట్టారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అవేదన వ్యక్తం చేశారు. స్పీకర్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డి ఏమీ అనలేదని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చైర్‌ను అవమానించారని డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. సాటి మహిళలను అవమానించే విధంగా మంత్రి సీతక్క మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీలు మాట్లాడిన దానిపై సోమవారమే క్లారిటీ ఇచ్చామని పేర్కొన్నారు. స్పీకర్‌ను తాతా మధు ఏమీ అనలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత్ర రాహుల్ గాంధీని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తిడితే కేసీఆర్ బహిరంగంగా ఖండించారని ఈ సందర్భంగా వివేకానంద గుర్తు చేశారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా మాట్లాడారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వారికి క్షమాపణ చెప్పాలి. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను అవమానించే విధంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడారని వివేకానంద తెలిపారు.

**కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా?: బీఆర్ఎస్ ఎమ్మెల్యే**

అసెంబ్లీ గేటు వద్ద ఏం జరిగిందో విచారణ చేయాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేలం మేము వెనుక ఉన్నామని తెలిపారు. పోలీసులు బారికేడ్లు లాగడంతో మహిళా ఎమ్మెల్యేలు కింద పడ్డారని చెప్పారు. మహిళా పోలీసులను దగ్గర పెట్టి ఇబ్బందులు సృష్టించారని పేర్కొన్నారు. అసెంబ్లీకి వస్తే తమపై దాడులు చేస్తున్నారని అన్నారు. మహిళా ఎమ్మెల్యేలను పోలీసులు ఎందుకు లోపలికి పంపలేదని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు. సీఎం అసెంబ్లీకి వచ్చి కేసీఆర్‌పైన బూతు పురాణాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పుడు సీఎంగా కేసీఆర్ ఉన్నారా..? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి పాలన చేతగాక పోతే సీఎం పదవికి రాజీనామా చెయ్యాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ స్పష్టం చేశారు. అంతేకానీ కేసీఆర్ ఎందుకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నేతలను ఆమె ప్రశ్నించారు. తమకు ఎమ్మెల్యేలుగా సభలోకి వచ్చే హక్కు ఉందన్నారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా? అని కాంగ్రెస్ నేతలను నిలదీశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై కేసు పెట్టి అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోవా లక్ష్మీ డిమాండ్ చేశారు.

# ప్రతి చుక్క.. ఒక ఆశ, ఒక జీవితం

## గీతంలో రక్తదాన శిబిరం నిర్వహణ

### ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

'ప్రతి రక్తపు బొట్టూ విలువైనదే, ప్రతి దాత మార్పు తీసుకురాగలరు. ఒక చుక్క, ఒక ఆశ, ఒక జీవితం' అనే స్ఫూర్తిదాయక నినాదంతో ఎన్టీఆర్ ట్రస్టు బ్లడ్ బ్యాంక్ సహకారంతో, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్వచ్ఛంద రక్తదానంపై అవగాహన కల్పించడం, ఈ కీలకమైన మానవతా కార్యక్రమానికి గీతం సమాజాన్ని సహకరించేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.'ఈరోజు మీరు ఇచ్చే రక్తదానం కోసం ఎక్కడో ఒకచోట ఎవరో ఒకరు ఎదురు చూస్తూ ఉండవచ్చు' అనే హృదయపూర్వక విజ్ఞప్తితో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా, గీతం విద్యార్థులు ముందుకొచ్చి, రక్తదానం అనే ఒక చిన్న చర్యను ప్రాణాలను కాపాడటంలో, ఆరోగ్యకరమైన, ఉజ్వల భవిష్యత్తును నిర్మించడంలో ఒక అర్థవంతమైన సహకారంగా మార్చమని ప్రోత్సహించారు.గీతం హైదరాబాదులోని వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు




సుమారు 170 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. అధ్యాపకులు, సిబ్బంది కూడా ఈ శిబిరంలో చురుకుగా పాల్గొన్నారు. తద్వారా సమాజ సంక్షేమానికి మద్దతు ఇవ్వడంలో, విద్యార్థులలో సామాజిక బాధ్యత సంస్కృతిని ప్రోత్సహించడంలో తమ నిబద్ధతను ప్రదర్శించారు.రక్తదాన ప్రక్రియను సురక్షితమైన, వ్యవస్థీకృత వాతావరణంలో నిర్వహించారు. దీనివల్ల దాతలు సౌకర్యవంతంగా, బాధ్యతాయుతంగా రక్తదానం చేసేందుకు వీలు కలిగింది. దాతలకు పండ్లు, శీతల పానీయాలను అందించారు. వారి విలువైన సేవకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు.గీతం నాయకత్వం రక్తదాతలను అభినందించి, రోగులకు, ఆరోగ్య సంరక్షణ సేవలకు సహాయపడటంలో స్వచ్ఛంద రక్తదానం ప్రాముఖ్యతను చాటి చెప్పింది. ఈ శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొనడం గీతం సమాజంలో కరుణ, సేవా స్ఫూర్తిని పునరుద్ఘాటించింది.

**గీతం హైదరాబాద్ ఎన్.సి.సి. యూనిట్ ను సందర్శించిన కల్నల్ పి.ఎస్.సింగ్**

నిజామాబాద్ గ్రూపు ఎన్.సి.సి. కమాండర్ కల్నల్ పి.ఎస్.సింగ్ మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని ఎన్.సి.సి. యూనిట్ ను సందర్శించారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన గీతం ఎన్.సి.సి. క్యాడెట్లతో ముచ్చటించి, వివిధ ఎన్.సి.సి. శిబిరాలలో చురుకుగా పాల్గొనవలసిందిగా వారిని ప్రోత్సహించారు. క్యాడెట్లను ఉద్దేశించి కల్నల్ సింగ్ మాట్లాడుతూ, ఎన్.సి.సి. శిబిరాలలో పాల్గొనడం వ్యక్తిగత అభివృద్ధికి విలువైన అవకాశాలను అందిస్తుందని, అలాగే క్యాడెట్లు తమ ప్రతిభ, నైపుణ్యాలు, నాయకత్వ సామర్థ్యాలను ప్రదర్శించడానికి వీలు కల్పిస్తుందని చెప్పారు. ఈ పర్యటనలో సంగారెడ్డిలోని 33(టి) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రమేష్ సరియల్ కూడా పాల్గొన్నారు. విద్యార్థి ఎన్.సి.సి. అండర్ ఆఫీసర్ల సహకారంతో, గీతం అసోసియేట్ ఎన్.సి.సి. ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎస్. అజయ్ కుమార్ ఈ పర్యటనను సమన్వయం చేశారు.

## లోయోలా అకాడమీ విద్యార్థుల మానవతా సేవ

**మేడ్చల్, సెప్టెంబర్ 8 (అక్షరకలం):**

లోయోలా అకాడమీ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ప్లానెట్' సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా వాణిజ్య విభాగం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మంగళవారం బాచుపల్లిలోని డిజైర్ సొసైటీలో సేవా కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవీ, ఎయిడ్స్‌తో జీవిస్తున్న చిన్నారులను కలిసి వారికి ఆప్యాయత, ప్రోత్సాహం, మద్దతు అందించారు. కళాశాల ఉప ప్రిన్సిపాళ్లు ఫాదర్ బి. పీటర్, ఫాదర్ అనిల్ కుమార్, కరస్పాండెంట్ ఫాదర్ ఎ. రెక్స్ ఏంజెలియో, ఫాదర్ డాక్టర్ ఎన్.బి. బాబు మార్గదర్శకత్వంలో, విస్తరణ కార్యక్రమాల అధికారి స్టీఫెన్ అసిర్వాదం






సమన్వయంతో కార్యక్రమం జరిగింది. కళాశాల డైరెక్టర్ డాక్టర్ నీలిమ, ప్రాజెక్టు అధిపతి వెంకటేష్ విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అలాగే వ్యాధితో జీవిస్తున్న వారిపై సమాజంలో ఉన్న అపోహలు, వివక్షను తొలగించాల్సిన అవసరాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులు చిన్నారులతో ఆత్మీయంగా మమేకమై ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, సంరక్షణ, శారీరక శుభ్రత, విద్య వంటి అంశాలపై ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందించారు. చిన్నారులతో గడిపిన సమయం విద్యార్థుల్లో సానుభూతి, మానవతా దృక్పథం, సామాజిక బాధ్యతను మరింత పెంపొందించింది. భవిష్యత్తులోనూ వివిధ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా హెచ్ఐవీ, ఎయిడ్స్‌తో జీవిస్తున్న చిన్నారులకు అండగా నిలుస్తామని విద్యార్థులు తెలిపారు.




## ఎస్ఐఆర్-2026 గడువు పొడిగింపు...

**- అక్టోబర్ 7 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరణ.....**

**- రివైజ్డ్ షెడ్యూల్‌ను పకడ్బందీగా అమలు చేయాలి....**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....**

**మెదక్, సెప్టెంబర్08(అక్షర కలం)**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ --2026) కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను సవరించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు మరింత అవకాశం కల్పించేందుకు క్లెయిమ్స్, అభ్యంతరాల దాఖలు గడువును సెప్టెంబర్ 16 నుంచి అక్టోబర్ 7 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, తొలగింపులు, సవరణలు, చిరునామా మార్పు వంటి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. ఇప్పటికే నోటీసులు అందుకున్న అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లు తప్పనిసరిగా విచారణకు హాజరై తమ వివరాలను సరిచేసుకోవాలని కోరారు.



- సవరించిన షెడ్యూల్....
- క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ 17 ఆగస్టు -- 7 అక్టోబర్....
- నోటీసుల దశ, విచారణలు, క్లెయిమ్స్ - అభ్యంతరాల పరిష్కారం 17 ఆగస్టు -- 5 నవంబర్... **- తుది ఓటరు జాబితా ప్రచురణ 9 నవంబర్.....**

జిల్లాలోని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ( ఈ ఆర్ ఓ లు), అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ( ఏ ఈ ఆర్ ఓ లు), సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు ( బి ఎల్ ఓ లు) సవరించిన షెడ్యూల్‌ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో సవరించిన షెడ్యూల్‌పై విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఎస్ఐఆర్-2026 కార్యక్రమ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు లోగా అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

## 420 హామీల అమలు ఏదీ? కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఆగ్రహం

### వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ నిరసన

మేడ్చల్, సెప్టెంబర్ 8 (అక్షరకలం) :కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మద్దుల శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ అధిష్టానం పిలుపుమేరకు చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం గుండ్లపోచంపల్లి డివిజన్ కండ్లకోయ గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం



అందజేశారు. ఈ సందర్భంగా మద్దుల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి అన్ని వర్గాలను నిరాశకు గురిచేసిందని ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు హేయమైన చర్యగా అభివర్ణించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాక్షిగా కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడులు, మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచిత వ్యవహారం, బీసీ మహిళా మంత్రిని మంత్రివర్గం నుంచి తొలగించడం వంటి పరిణామాలు ప్రభుత్వ వైఖరికి నిదర్శనమన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై కక్షసాధింపు ధోరణిని విడనాడాలని సూచించారు. 420 హామీలను అమలు చేయడంతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దయానంద్ యాదవ్, చింత పెంటయ్య, అప్పమ్మగారి జగన్‌రెడ్డి, రణదీప్‌రెడ్డి, చిట్టిమిల్ల గణేష్, చిట్టిమిల్ల రాగజ్యోతి, శ్రీనివాస్ రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా హామీలు గాలికి.. ప్రతిపక్షంపై ఉక్కుపాదం!

### మేడ్చల్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నిరసన



**మేడ్చల్, సెప్టెంబర్ 8 (అక్షరకలం):**

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు మేడ్చల్ డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాళ్లు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. వంద రోజుల్లో హామీలను నెరవేరుస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. అసెంబ్లీ ప్రాంగణంలో మహిళా ఎమ్మెల్యేల పట్ల వ్యవహరించిన తీరు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. ప్రజా సమస్యలు, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై అణచివేత ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్యేల పట్ల కనీస మర్యాద పాటించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయడంతో పాటు మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, ఎల్లంపేట్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవి రమేష్, కౌన్సిలర్ నిషిత రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్య నేరం

### డిఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 08:**

బాల్య వివాహాల వల్ల అనారోగ్యం, రక్తహీనత, ప్రసూతి, శిశు మరణాలు సంభవిస్తాయని, 18 ఏళ్లలోపు బాలికలకు, 21 ఏళ్లలోపు బాలురకు వివాహం చేయడం నేరమని, రెండేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయ భవన సముదాయంలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రాష్ట్రీయ కిషోర్ స్వాస్థ కార్యక్రమంలో




భాగంగా 10 నుండి 19 ఏళ్ల బాలబాలికలకు, పీర్ గ్రూప్ పిల్లలకు వైద్య ఆరోగ్య కార్యక్రమాలు అవగాహన కల్పించేందుకు కరపత్రాలు, పోస్టర్లను డిఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పిహెచ్సి లు, ఉప కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కౌమార దశలోని పిల్లలకు లైంగిక, పునరుత్పత్తి ఆరోగ్యం, రుతుస్రావం, గర్భనిరోధకం, రక్తహీనత, మధుమేహం, రక్తపోటు, మానసిక ఆరోగ్యం, మాదకద్రవ్యాల వ్యసనాల నివారణ, పోషకాహారం, మంచి చెడు స్పర్శలపై అవగాహన కల్పించాలన్నారు. చెడు స్పర్శకు గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1098కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్ నాయక్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిల్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సిహెచ్ఓ లు కాకిరాల వెంకటేశ్వర్లు, పుట్టా సత్తయ్య, శ్రీనివాస్, పద్మ, సుమన్, లక్ష్మణస్వామి లు పాల్గొన్నారు.

## మిమ్స్ లో ఘనంగా ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం

మేడ్చల్, సెప్టెంబర్ 8(అక్షరకలం): ఘన్‌పూర్‌లోని మెడిసిటి కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపీలో ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల ఆడిటోరియంలో జరిగిన ప్రధాన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ అకడమిక్ డైరెక్టర్ డా. సి. మల్లికార్జున రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డా. రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక వైద్యరంగంలో ఫిజియోథెరపీకి ఎంతో ప్రాధాన్యత ఉందని, చికిత్స అనంతరం రోగులు సాధారణ శారీరక స్థితికి చేరుకోవడంలో ఇది కీలకమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. మహమ్మద్ రఫి మాట్లాడుతూ 2026 ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా గుండె జబ్బుల చికిత్సలో ఫిజియోథెరపీ పాత్రపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. డా. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కంటే ముందస్తు నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గుండె సంబంధిత రుగ్మతలను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే విలువైన ప్రాణాలను కాపాడవచ్చన్నారు. అనంతరం విద్యార్థులు స్కిట్ల ద్వారా ఫిజియోథెరపీ చికిత్సలపై అవగాహన కల్పించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డా. రామ్ కళ్యాణ్, ప్రొఫెసర్ ఎస్. హైమావతి, అధ్యాపకులు, వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

### జిల్లా నుండి 10 వేల మంది తరలిరావాలి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 08: ఉద్యోగుల, ఉపాధ్యాయుల, కార్మికుల, విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి వనజారెడ్డి లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించి, చలో హైదరాబాద్ కార్యక్రమం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అదేవిధంగా నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అడిషనల్ కలెక్టర్ పి చంద్రయ్య లను కలిసి కార్యక్రమ వివరాలను వివరించి, చలో హైదరాబాద్ కార్యక్రమానికి అనుమతి కోరుతూ వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని ఉద్యోగులు,



ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం జిల్లా నుంచి 10 వేల మందికి తగ్గకుండా హైదరాబాద్ కు తరలివచ్చి, చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ కో-చైర్మన్లు పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, ఉప ప్రధాన కార్యదర్శులు సుధాకర్, బొడ్డు శ్రావణ్‌కుమార్‌తో పాటు వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# జటిలమైన రాజకీయ భవిష్యత్తు!

ఏదీ తెగేదాకా లాగొద్దనేది పెద్దల వాదన. సమస్యను చిన్నదిగా ఉన్నప్పుడే సామరస్యంగా పరిష్కరించుకుంటే అన్ని సర్దుకుంటాయి. కానీ తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం పెద్ద చర్చగా మారింది. మంత్రి పదవిలో ఉన్న సురేఖను సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్ నుంచి తప్పించారు. గవర్నర్ కూడా దీనికి ఆమోదం తెలిపారు. ఆ తర్వాత కొండా సురేఖ శాఖలు సీఎం దగ్గరకు చేరాయి. విమర్శలు, వివరణలు, రిపోర్టుల తర్జనభర్జన తర్వాత.. కొండా సురేఖ ఎపిసోడ్‌కు ఎండ్ కార్డ్ పడింది.. దీంతో ఒక్కసారిగా కొండా కుటుంబం రాజకీయ భవిష్యత్తుపై చర్చ మొదలైంది. ఈ గొడవ ఒక్కరోజులో మొదలైంది కాదు. కొండా సురేఖ కూతురు సుష్మిత పటేల్ సీఎం రేవంత్‌రెడ్డిపై బహిరంగంగా విమర్శలు చేయడంతో అసలు గొడవ మొదలైంది. ముఖ్యంగా పరకాల సీటు విషయంలోనే కొండా కుటుంబానికి, రేవంత్‌రెడ్డి వర్గానికి మధ్య దూరం పెరిగిందనే చర్చ ఉంది. పరకాల సీటు విషయంలో సుష్మితకు ఆసక్తి ఉందనే వార్తలు వచ్చాయి. కానీ అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డినే మళ్లీ ముందుకు తీసుకెళ్తామని రేవంత్‌రెడ్డి చెప్పడంతో సమస్య మరింత పెరిగింది. సురేఖ మాత్రం కూతురు చేసిన మాటలకు తనను బాధ్యురాలిని చేయడం సరికాదని చెబుతున్నారు. కూతురు పెద్దదైందని, ఆమె మాటలకు తాను బాధ్యత వహించాల్సిన అవసరం లేదని ఆమె వాదిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పెద్దలు మాత్రం పార్టీ విషయంలో క్రమశిక్షణ తప్పక పాటించాల్సిందే అన్న చందంగా వ్యవహరించారు. పరకాల పేరు ఈ గొడవలో పదేపదే వినిపించడం వెనుక రాజకీయ లెక్క ఉంది. కొండా కుటుంబానికి వరంగల్ ప్రాంతంలో చాలా ఏళ్లుగా రాజకీయ పరిచయాలు ఉన్నాయి. అదే సమయంలో రేవంత్‌రెడ్డి అక్కడ తనకు నమ్మకమైన నాయకులను ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్నారు. ఇద్దరి దారులు వేర్వేరుగా కనిపించడంతో దూరం పెరిగిందనే మాట వినిపిస్తోంది. సురేఖ కూడా తనను ప్రభుత్వం పక్కన పెడుతోందని గతంలో కొన్ని సందర్భాల్లో అసంతృప్తి వ్యక్తం చేశారనే వార్తలు వచ్చాయి. అందుకే కూతురు చేసిన వ్యాఖ్యలు ఒక్కటే కారణం కాదని, ముందే కొంత దూరం పెరిగి ఉండొచ్చని రాజకీయంగా చర్చ జరుగుతోంది. అయితే ఇది రాజకీయ అంచనా మాత్రమే. కొండా సురేఖ కూడా మౌనంగా ఉండలేదు. తనను కావాలనే పక్కన పెట్టారని, తనపై కుట్ర జరిగిందని ఆమె ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులపై కూడా ఆమె ఆరోపణలు చేశారు. అయితే ఇవన్నీ సురేఖ చేసిన ఆరోపణలే. వాటిని నిజమని నిర్ధారించే ఆధారాలు బయటకు రాలేదు. కాంగ్రెస్ మాత్రం పార్టీ నిర్ణయానికి కట్టుబడి ముందుకు వెళ్లింది. దీంతో మంత్రి పదవి పోయింది. ఇక్కడే అసలు రాజకీయం కనిపిస్తోంది. ఇది కేవలం ఒక మంత్రి పదవి పోయిన వ్యవహారం మాత్రమే కాదు. పార్టీలో ఎవరికి ఎంత బలం ఉంది, ఎవరితో ఎవరు కలిసి నడుస్తున్నారు, వచ్చే ఎన్నికల నాటికి ఎవరి మాట ఎంత వరకు చెల్లుతుంది అన్న లెక్కలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ వ్యవహారంలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన ఆరోపణలు కూడా కలకలం రేపాయి. డబ్బుల పంపకానికి సంబంధించిన గొడవ వల్లే సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించారని ఆయన ఆరోపించారు. అవినీతి కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని కూడా ఆయన అన్నారు. అయితే రాజాసింగ్ చెప్పింది ఆరోపణ మాత్రమే. దానికి ఇప్పటివరకు బలమైన ఆధారం బయటకు రాలేదు. సురేఖ కూడా తనపై అలాంటి ఆరోపణలు లేవని చెబుతున్నారు. కాబట్టి ఈ మాటలను రాజకీయ ఆరోపణలుగానే చూడాలి. సురేఖను తప్పించిన తర్వాత ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన పదవుల్లో బీసీ మహిళలకు చోటు కల్పించింది. గద్వాల్ విజయలక్ష్మి, నేరెళ్ల శారద, జీ. సుధారాణిలకు కీలక బాధ్యతలు ఇచ్చారు. ఈ మార్పులను కొందరు రాజకీయంగా చూస్తున్నారు. బీసీ వర్గాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఏర్పడే ప్రభావాన్ని సర్దుబాటు చేసే ప్రయత్నంగా కొందరు భావిస్తున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఇదే కారణంతో ఈ నియామకాలు చేసిందని అధికారికంగా చెప్పలేదు.తెలంగాణలో మంత్రి పదవిలో ఉండగానే బయటకు వెళ్లాల్సి వచ్చిన సందర్భాలు గతంలోను ఉన్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో 2015లో తాటికొండ రాజయ్యను మంత్రి పదవి నుంచి తప్పించారు. ఆ తర్వాత 2021లో ఈటల రాజేందర్‌ను కూడా కేబినెట్ నుంచి తొలగించారు. ఈటలపై భూముల విషయంలో ఆరోపణలు రావడంతో ఆయన శాఖను తీసుకుని, ఆ తర్వాత కేబినెట్ నుంచి బయటకు పంపారు. ఈ ఆరోపణలను ఈటల ఖండించారు. తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని కూడా ఆయన అప్పట్లో చెప్పారు. ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం కూడా అదే వరుసలో మరో రాజకీయ ఘటనగా మారింది. అయితే మూడు ఘటనలకు మూడు వేర్వేరు కారణాలు ఉన్నాయి. అందుకే వాటిని ఒకే గాటన కట్టడం సరికాదు.మంత్రి పదవి పోయిందంటే కొండా కుటుంబం




రాజకీయంగా అయిపోయిందని చెప్పలేం. వరంగల్ ప్రాంతంలో కొండా కుటుంబానికి ఇంకా పరిచయాలు, అనుచరులు ఉన్నారు. సురేఖకు కూడా తనకంటూ రాజకీయ బలం ఉంది. అందుకే ఇప్పుడు అందరి చూపు కొండా కుటుంబం తర్వాత ఏం చేస్తుందనే దానిపైనే ఉంది. కాంగ్రెస్‌లోనే ఉండి ముందుకు వెళ్తారా, కొంతకాలం మౌనంగా ఉంటారా, లేక మరో దారి చూసుకుంటారా అన్నది కాలమే చెప్పాలి. మొత్తానికి కూతురు చేసిన వ్యాఖ్యలతో మొదలైన గొడవ, పరకాల సీటు దగ్గర పెరిగిన దూరం, పార్టీలో పెరిగిన గ్యాప్, చివరకు మంత్రి పదవి పోయే వరకు వెళ్లింది. కానీ ఇంతటితో కొండా సురేఖ రాజకీయ కథ ముగియలేదు. కుర్చీ పోయింది. ఇక కొండా కుటుంబం వేసే తర్వాతి అడుగే తెలంగాణ రాజకీయాల్లో అసలు ఆసక్తికరమైన అంశంగా మారనుంది. కానీ రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నరు.

## దివ్యాంగులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. దేవి మానస..

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

లిఖమ్మం:లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మం ఆధ్వర్యంలో లిప్రభుత్వ దివ్యాంగ బాలుర వసతి గృహంలో దివ్యాంగుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. దేవి మానసపాల్గొని దివ్యాంగులకు అందుబాటులో ఉన్న చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆమె




మాట్లాడుతూ, దివ్యాంగులు స్వావలంబన సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లిలిదివ్యాంగజన్ కౌశల్ వికాస్పథకం ద్వారా నైపుణ్యాభివృద్ధి అవకాశాలను, దివ్యాంగజన్ రోజ్‌గార్ సేతు ద్వారా ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే లిలిదివ్యాంగుల హక్కుల చట్టం, 2016 ద్వారా దివ్యాంగులకు కల్పించిన హక్కులు, రక్షణలు, సమాన అవకాశాల గురించి వివరించారు.దివ్యాంగుల విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక భద్రతకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అర్హులైన దివ్యాంగులు తమ హక్కులను తెలుసుకొని సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని, అర్హులైన వారికి లిలిఉచిత న్యాయ సహాయం మరియు న్యాయ సలహాఅందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లిలిజిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి ఎ. ప్రమీల, డీఎల్ఎస్ఏ ప్యానెల్ న్యాయవాదులు, సంబంధిత శాఖ సిబ్బంది మరియు దివ్యాంగులు పాల్గొన్నారు.

## సభ్య సమాజం తల దించుకునే విధంగా మాట్లాడిన తాతా మధు తన ఎమ్మెల్సీపదవికి వెంటనేరాజీనామా చేయాలి. టీడీపి నేత ముద్ద్రగడ వంశీ.

అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-

స్పీకర్ గడ్డం ప్రసాద్ పై సభ్య సమాజం తల దించుకునే విధంగా మాట్లాడిన ఎమ్మెల్సీ తాత మధు వెంటనే ఎమ్మెల్సీ పదికి రాజీనామా చేయాలని ఇల్లందు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ ముద్రగ వంశీ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిన్నటి రాష్ట్ర శాసనసభ సమావేశానికి హాజరయ్యే క్రమంలో ఏర్పడిన తోపులాట ఘర్షణ సందర్భంలో పోలీసులతో వాదనకు దిగుతూ బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాత మధు, శాసనసభ గౌరవ స్పీకర్ స్థానంలో ఉన్న దళిత నేత గడ్డం ప్రసాద్ నుద్దేశించి ఏ స్పీకర్ గాడు నన్ను ఆపమని డైరెక్టుగా చెప్పాడు? ఏ లం.... కొడుకు మీకు



అధికారమిచ్చాడు? అని అసభ్యంగా దుర్భాషలాడుతూ బూతులు తిడుతూ తిట్టిన వీడియో బయటకు వచ్చిందని, ఇంకా ఏ రుజువులు అవసరంలేదని నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలకు తలొగ్గి తాత మధురాజకీయాలు ప్రక్కనపెట్టి తన ఎమ్మెల్సీ పదవికి వెంటనే రాజీనామా చేయాలని అది తనకు హుందతనంగా ఉంటుందని ఇల్లందు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ ముద్రగడ వంశీ హితవు పలికారు. చదువుకొని సమాజంలో హుందాగా ఆదర్శంగా ఉండాల్సిన ఎమ్మెల్సీ తాత మధు శాసనసభ గౌరవాన్ని కాపాడుతూ శాసనసభ్యులను గౌరవంగా పలకరిస్తూ మాట్లాడుతున్న శాసనసభ స్పీకర్ ను అగౌరపరచెవిదంగా సభ్య సమాజం తలదించుకునే విధంగా బూతులు తిట్టడం సభ్య సమాజానికి నేర్పడం ఇదేనా అని ఆయన అన్నారు. శాంతి భద్రతలకు స్పీకర్ కు ఏమైనా సంబంధం ఉన్నదా? అని ముద్రగడ వంశీ ప్రశ్నించారు. బాధ్యతాయుత ఎం ఎల్ సి పదవిలో ఉన్న తాత మధు వివాదంలో సంబంధంలేని రాష్ట్ర ఉన్నత పదవిలో ఉన్న స్పీకర్ను వీది రౌడీ కూడా మాట్లాడని విధంగా సంభోదించడం సమంజసం కాదని వెంటనే క్షమాపణ చెప్పాలని లేదా హుందాగా పదవి నుంచి తప్పుకోవడం సమంజసంగా ఉంటుందని ఆయన అన్నారు. ఇట్లాంటి బూతులు మాట్లాడే చట్టసభ సభ్యులు మరొకసారి మరొకరు మాట్లాడకుండా వుండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

బాల్య వివాహాలను అరికట్టేందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించిందని, బాల్య వివాహాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. బాల్య వివాహాల వల్ల బాలల భవిష్యత్తు, విద్య, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉన్నందున, ఇటువంటి వివాహాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని పోలీస్ కమిషనర్ తెలిపారు.బాల్య వివాహాలకు పాల్పడే వారు, ప్రోత్సహించే వారు, సహకరించే



వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాలపై సమాచారం అందిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కూసుమంచి బోటిమీడి తండా, తల్లాడ మండలం అన్నారుగూడెం,వైరా మండలం తాటిపూడి, సత్తుపల్లి బేతుపల్లి, కామేపల్లి మండలం బాసిత్ నగర్, బోనకల్ మండలం పెద్దబీరవల్లి, వైరా మండలం, గన్నవటం. ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఎనిమిది బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు సకాలంలో జోక్యం చేసుకుని వివాహాలను నిలిపివేశారని తెలిపారు. అదేవిదంగా 12 కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు. బాల్య వివాహాల నివారణకు తల్లిదండ్రులు, ప్రజలు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత శాఖల అధికారులు పోలీస్ శాఖకు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## సత్తెనపల్లి రామకృష్ణ “త్యాగం ఎన్నటికీ మరువలేం..

– వర్ధంతి సందర్భంగా ఖానాపురం హవేలీలో మెగా రక్తదాన శిబిరం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం:విద్యుత్ ఉద్యమ పోరాటంలో అమరుడైన కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతి సందర్భంగా ఖానాపురం హవేలీలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ చిత్రపటానికి సీపీఎం పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ పోతినేని సుదర్శన్ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ బుగ్గవీటి సరళ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం పార్టీ హవేలి మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఎం పార్టీ రాష్ట్ర సెక్రెటరేట్ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మరియు పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజల హక్కుల కోసం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, పేదలు--కార్మికులు--రైతుల ప్రయోజనాల కోసం జరిగిన పోరాటాల్లో అనేక మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని, అలాంటి అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు.కామ్రేడ్ సత్తెనపల్లి



రామకృష్ణ విద్యుత్ రంగంలో ప్రజా ప్రయోజనాలను కాపాడేందుకు జరిగిన పోరాటంలో ప్రాణత్యాగం చేశారని, ఆయన త్యాగం నేటికీ ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలుస్తోందని అన్నారు.ప్రస్తుతం దేశంలో ప్రజలపై భారాలు పెరుగుతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ వైపు నడిపించే విధానాలు కొనసాగుతున్నాయని, కార్మికుల హక్కులను పరిమితం చేసే విధానాలు అమలు చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, సామాన్య ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కార్పొరేట్ అనుకూల విధానాలకు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు.విద్యుత్ రంగాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించే విధానాలను వ్యతిరేకించి, ప్రజలకు అందుబాటులో ఉండే చౌకైన విద్యుత్ కోసం పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. విద్యుత్, విద్య, వైద్యం వంటి మౌలిక రంగాలు ప్రజల హక్కులుగా ఉండాలని, వాటిని వ్యాపార ప్రయోజనాలకు అప్పగించరాదని పేర్కొన్నారు.అమరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలని, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రక్తదానం ఒక గొప్ప సామాజిక బాధ్యత అని, అత్యవసర పరిస్థితుల్లో ఒకరి రక్తం మరొకరి ప్రాణాలను కాపాడగలదని పేర్కొన్నారు. అమరుడు సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం ద్వారా ఆయన త్యాగాన్ని ప్రజాసేవతో స్మరించుకోవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర సెక్రిటేడియట్ సభ్యులు ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్ మరియు సిపిఎం పార్టీ నాయకులు అట్లాగే యూత్ పిల్లలు రక్తదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వైవిక్రమ్ జిల్లా సెక్రెటరీ సభ్యులు బొంతు రాంబాబు బండి పద్మ జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, ఎంఏ జబ్బర్, ఎస్.కె మీరా సాహెబ్, పిన్నింటి రమ్య,ఎస్ నవీన్ రెడ్డి, భూక్య శ్రీను బండారు రమేష్ పి ఝాన్సీ, వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్ ఎస్కే మీరా సత్తెనపల్లి శ్రీను, రామకృష్ణ సతీమణి కూతురు మంగ రమ్య, డివిజన్ కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు యూత్ మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ వ్యాఖ్యలతో భగ్గుమన్న కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 08

అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నంగునూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. మండలంలోని రాంపూర్ ఎక్స్‌రోడ్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తాతా మధుసూదన్ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న



అసెంబ్లీ స్పీకర్‌పై బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ పదవులకు, వాటిలో ఉన్న వ్యక్తులకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు.అసెంబ్లీ వంటి అత్యున్నత ప్రజాస్వామ్య వేదికకు సంబంధించిన అంశాల్లో ప్రజాప్రతినిధులు సంయమనం పాటించాలని, హుందాగా వ్యవహరించాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి స్పీకర్‌పై ఈ విధంగా వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించే వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు. తాతా మధుసూదన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాపోల్. రాజ్ బహుదూర్ రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రెటరీ రంగు అశోక్, ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ ఏఎంసి డైరెక్టర్లు ఎండీ ఇమ్రాన్, గొట్టం రంగారెడ్డి, తిప్పని రాజేశ్వర్, జీవన్ నాయక్,ప్రభాకర్,చేర్యాల కృష్ణా, పాక్స్ డైరెక్టర్ కరెడ్ల వెంకట్ రెడ్డి, కాటం. కనకయ్య, వల్లద్రి రవీందర్ రెడ్డి పదిరే శ్యామ్ రెడ్డి,పిల్లి మహేష్, బర్రె సంతోష్ రెడ్డి,బోజు రాములు, గడ్డం కరుణాకర్ రెడ్డి,నాయిని సంపత్ రెడ్డి, మాదే మహేష్ జిన్నా సంపత్ రెడ్డి నంగునూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట మండల విద్యాధికారికి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 320ఱ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవం – “విజన్ టూ లీడ్ గురువందనం” ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశివపేట మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు



పురస్కారాలు అందుకున్నారు. సదాశివపేట మండల విద్యాధికారి శంకర్ తో పాటు,నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నవనీత, కేజీబీవీ ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ ఈ పురస్కారాలను లైన్స్ క్లబ్ సభ్యులు లయన్ బాబురావు ఎ. అమరనాథ్ రావు, డా. విజయలక్ష్మి,బసవేశ్వరరావు తదితరుల చేతుల మీదుగా అందుకున్నారు. పురస్కార గ్రహీతలకు ప్రజా ప్రతినిధులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# టీ20 క్రికెట్‌లో శ్రీ చరణి అరుదైన ఫీట్!

దుబాయ్ వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్ 2026లో భారత జట్టు తన జోరును కొనసాగిస్తోంది. దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 137 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణులు అన్ని విభాగాల్లోనూ అద్భుత ప్రదర్శన కనబరిచారు. ముఖ్యంగా యువ బౌలర్, తెలుగు తేజం శ్రీ చరణి తన అద్భుతమైన బౌలింగ్‌తో ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 193 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. అనంతరం 194 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన హాంకాంగ్ జట్టు భారత బౌలర్ల ధాటికి తట్టుకోలేకపోయింది. ముఖ్యంగా శ్రీ చరణి తన స్పెల్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టింది. తన అద్భుతమైన బౌలింగ్‌తో హాంకాంగ్ పతనాన్ని శాసించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ మ్యాచ్‌లో కేవలం 3.2 ఓవర్లు బౌలింగ్ చేసిన శ్రీ చరణి, 16 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టింది. ఈ ప్రదర్శనతో ఆమె ఒకే క్యాలెండర్ ఇయర్‌లో భారత మహిళల జట్టు తరఫున అత్యధిక టీ20 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకుంది. 2026 క్యాలెండర్ ఇయర్‌లో చరణి ఇప్పటివరకు మొత్తం 31 వికెట్లు పడగొట్టింది. ఈ క్రమంలో 2024లో 30 వికెట్లు తీసిన దీప్తి శర్మ రికార్డును ఆమె అధిగమించింది. ప్రస్తుతం ఈ జాబితాలో స్పిన్నర్ పూనమ్ యాదవ్ అగ్రస్థానంలో ఉంది. ఆమె 2018లో 35 వికెట్లు తీసి ఈ రికార్డును నెలకొల్పింది. చరణి ప్రస్తుత ఫామ్ చూస్తుంటే, ఈ ఏడాది ముగిసేలోపు పూనమ్ యాదవ్ రికార్డును కూడా బద్దలు కొట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి.




# .ఏడుగురు ఆటగాళ్ళపై పాకిస్థాన్ వేటు

ఇంగ్లండ్ జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో పాకిస్థాన్ జట్టు చిత్తుగా ఓడిపోయింది. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు జట్టు ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. ఇందులోభాగంగా, జట్టులో పెను మార్పులకు శ్రీకారం చుడుతూ, ఏకంగా ఏడుగురు ఆటగాళ్ళపై వేటు వేసింది. ఇంగ్లండ్‌తో లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పాక్ జట్టు 194 పరుగుల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. దీంతో సిరీస్ మధ్యలోనే సమూల మార్పులు చేపడుతూ ఏకంగా ఏడుగురు ఆటగాళ్లను జట్టు నుంచి తప్పించింది. అలాగే, రెడ్-బాల్ కోచింగ్ సిబ్బందిపై కూడా వేటు వేసింది. వికెట్ కీపర్ మహమ్మద్ రిజ్వాన్, ఓపెనర్ ఇమామ్-ఉల్-హక్, పరిమిత ఓవర్ల క్రికెట్ మాజీ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘాతో పాటు అలీ ఉస్మాన్, అమీర్ జమాల్, ముహమ్మద్ అవైస్ జాఫర్, ఖుర్రం షాజాద్లను జట్టు నుంచి విడుదల చేస్తున్నట్లు పీసీబీ ప్రకటించింది. వీరి స్థానంలో ఏడుగురు కొత్త ఆటగాళ్లను ఎంపిక చేసింది. వీరిలో సైమ్ అయూబ్, అబ్దుల్లా ఫజల్లకు టెస్ట్ అనుభవం ఉండగా, అరాఫత్ మిన్హాస్, మహమ్మద్ ఇమ్రాన్ జూనియర్, సాద్ బేగ్, మహమ్మద్ ఇమ్రాన్, రజావుల్లాలకు తొలిసారిగా టెస్ట్ జట్టులో చోటు లభించింది. ఆటగాళ్లపైనే కాకుండా కోచింగ్ సిబ్బందిలోనూ మార్పులు చేసింది. టెస్ట్ క్రికెట్ హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్‌ను బాధ్యతల నుంచి తప్పించింది. వారి స్థానంలో ఈ పర్యటన ముగిసే వరకు వైట్-బాల్ కోచ్ మైక్ హెసన్, యాష్లే నోఫ్కేలకు అదనపు బాధ్యతలు అప్పగించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో పాకిస్థాన్ ఇప్పటికే 0-2తో వెనుకబడగా.. ఆటగాళ్ల పేలవ ఫామ్, గాయాల వివాదాలే ఈ మార్పులకు ప్రధాన కారణమని తెలుస్తోంది. కాగా, ఇరు జట్ల మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ ఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభంకానుంది.

# భారత్--జపాన్ మధ్య చారిత్రాత్మక పోరు..

భారత్-జపాన్ దేశాల మధ్య దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని క్రికెట్ మైదానంలో ప్రత్యేక రీతిలో జరుపుకోనున్నారు. భారత పురుషుల క్రికెట్ జట్టు జపాన్‌తో ఓ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఆడనుంది. ఇటువంటి అంతర్జాతీయ మ్యాచ్‌లో ఈ రెండు జట్లు తలపడటం ఇదే మొదటిసారి కావడం ఈ మ్యాచ్‌ను చారిత్రాత్మకంగా నిలుపుతోంది. సుజుకి కప్ సెప్టెంబర్ 22, 2026న టోచిగి ప్రిఫెక్చర్‌లోని సానో అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుంది. జపాన్ క్రికెట్ అసోసియేషన్, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈ ప్రత్యేక మ్యాచ్‌ను ప్రకటించాయి. భారత పురుషుల క్రికెట్ జట్టు ఈ నెలలో ఆసియా క్రీడల కోసం జపాన్‌కు వెళ్లనుంది, కానీ దానికి ముందు జరిగే ఈ మ్యాచ్ చాలా ప్రత్యేకమైనది. టీమిండియా జపాన్‌తో తొలిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడనుంది. ప్రపంచంలోని అత్యంత బలమైన క్రికెట్ జట్లలో ఒకటైన భారత్, జపాన్‌లో క్రికెట్‌కు కొత్త రూపునివ్వడంలో కీలక పాత్ర పోషించగలదు. జపాన్ క్రికెట్ అసోసియేషన్ ఆ దేశంలో క్రికెట్‌ను అభివృద్ధి చేయడానికి, దాని ప్రాచుర్యాన్ని పెంచడానికి చాలా కాలంగా కృషి చేస్తోంది. అందువల్ల భారత జట్టుతో జరిగే మ్యాచ్ స్థానిక ఆటగాళ్లకు, క్రికెట్ అభిమానులకు ఓ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. భారత్, జపాన్ మధ్య జరిగే ఈ మ్యాచ్ 'స్పోర్ట్ 75' చొరవలో భాగంగా జరిగే తొలి ఈవెంట్. క్రీడల ద్వారా ఇరు దేశాల మధ్య ప్రజల సంబంధాలను, సహకారాన్ని ప్రోత్సహించడమే ఈ చొరవ లక్ష్యం. 2036 ఒలింపిక్, పారాలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలన్న భారత ఆకాంక్షను కూడా పరిగణనలోకి తీసుకుంటూ, క్రీడా రంగంలో పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు భారత్, జపాన్ అగ్ర నాయకత్వం మధ్య కుదిరిన ఒప్పందంలో ఈ చొరవ ఒక భాగం. ఈ మ్యాచ్ భారత క్రికెట్‌కు ఓ ముఖ్యమైన సందర్భమని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా అభివర్ణించారు. జపాన్‌లో భారత జట్టు పాల్గొనడం కొత్త ప్రేక్షకులను చేరుకోవడానికి ఓ అవకాశమని ఆయన అన్నారు. చేయడానికి జపాన్ క్రికెట్ అసోసియేషన్‌తో కలిసి పనిచేస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA

# పనిపాటా లేనివాళ్లకే ఓటీటీలు..

సీనియర్ నటుడు శివాజీ పేరు ఇటీవలి కాలంలో వివాదాల్లో ఎక్కువగా వినిపిస్తోంది. మనసులో ఉన్నది ఉన్నట్లు ముఖం మీద కొట్టినట్లు మాట్లాడటం శివాజీ స్టైల్. ఈ విషయంలో ఎవరు ఏమనుకున్నా ఆయన వెనక్కి తగ్గరు. ఆ ముక్కుసూటితనమే వివాదాలకు కారణమవుతోంది. గతేడాది చివరిలో దండోరా సినిమా ఈవెంట్‌లో మహిళల వస్త్రధారణ గురించి శివాజీ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు తోడు ఏకంగా మహిళా కమీషన్ వరకు విషయం వెళ్లింది. ఆ తర్వాత ఈ వివాదం నెమ్మదిగా సద్దుమణిగింది. తాజాగా ఓటీటీలపై శివాజీ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఈ వివరాల్లోకి వెళితే.. భారతదేశాన్ని కరోనా మహమ్మారి కమ్మేసినప్పుడు అందుబాటులోకి వచ్చిన ఓటీటీలు దేశంలోని వినోద రంగంపై పెను ప్రభావాన్ని చూపించాయి. అప్పట్లో థియేటర్‌కు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ప్రజలు వినోదం కోసం ఓటీటీపైనే ఆధారపడ్డారు. ఆ తర్వాత లాక్‌డౌన్ ఎత్తివేసి థియేటర్లు తెరిచినా అటు వైపు వెళ్లడానికి ప్రేక్షకుడు అంతగా ఆసక్తి చూపించలేదు. పెరిగిన టికెట్ ధరలు, తినుబండారాల ధరలు సామాన్యుడికి వణుకు పుట్టించాయి. అంత ఖర్చుపెట్టి సినిమా థియేటర్‌కు వెళ్తే చెత్త కంటెంట్‌తో మేకర్స్ విసుగు తెప్పిస్తున్నారు. వేలకు వేలు ఖర్చు పెట్టే కంటే అతి తక్కువ ఖర్చుతో ఇంట్లోనే కుటుంబ సభ్యులంతా కలిసి చూసేలా ఓటీటీలు వినోదాన్ని అందిస్తుండటంతో ప్రేక్షకుడు ఇటువైపు మొగ్గుచూపుతున్నారు. ఒక్క భాషకు పరిమితం కాకుండా ప్రపంచం నలుమూలలకు చెందిన ఒరిజినల్ కంటెంట్‌ను ఆస్వాదించే అవకాశం కలిగింది. భారతదేశంలో ఓటీటీ మార్కెట్ గిరాకిని గుర్తించిన అనేక బడా కంపెనీలు ఇక్కడి సినిమాలు, వెబ్ సిరీస్‌లు, ఇతర ఒరిజినల్ కంటెంట్‌ను దక్కించుకుని ప్రేక్షకుడిని ఆకట్టుకుంటున్నాయి. నిర్మాతలకు ఓటీటీ రైట్స్ రూపంలో అదనపు లాభాలు రావడంతో వారు కూడా వీటిని ప్రోత్సహించారు. అయితే ఆ తర్వాత ఓటీటీ కంపెనీలు.. సినిమాలు ఎప్పుడు విడుదల చేయాలో డిసైడ్ చేసే స్థాయికి చేరుకున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. మంచి సినిమాలు వస్తుండటంతో ఇప్పుడిప్పుడే ప్రేక్షకులు తిరిగి థియేటర్ బాట పడుతున్నారు. కాగా.. ఆనంద్ దేవరకొండ- వైష్ణవి చైతన్య జంటగా తెరకెక్కిన మూవీ ఎపిక్- ఫస్ట్ సెమిస్టర్. ఆదిత్య హాసన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ బ్యానర్‌పై సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు నిర్మిస్తున్నారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తుండగా.. అజీమ్ మొహమ్మద్ సినిమాటోగ్రాఫర్‌గా, నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. సెప్టెంబర్ 11న ఎపిక్ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషనల్ కార్యక్రమాలు వేగవంతం చేసింది. దీనిలో భాగంగా ఈ మూవీ టీమ్ ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాల్గొన్న నటుడు శివాజీ ఓటీటీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓటీటీలలో కూడా డబ్బులు బాగా పెంచారు, డబ్బులు కట్టాలి ఫ్రీగా ఇవ్వరు. ఓటీటీ అనేది బాగా ఫ్రీగా ఉన్నోళ్లకి, ఇంట్లో ఉండి ఏం పోతాంలే అనుకునే లేజీగా ఉన్నోళ్లకే. సినిమా అనేది ఒక అద్భుతం.

# సౌందర్యను తలచుకుని అర్జున్ ఎమోషనల్

తనదైన నటన, యాక్షన్ సీక్వెన్స్‌లతో సౌత్ సినీ ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకున్నారు యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా . సుమారు మూడు దశాబ్దాలకు పైగా తెలుగు, తమిళంలో ఎన్నో చిత్రాల్లో నటించిన ఆయన ఎంతోమందిని తన అభిమానులుగా మార్చుకున్నారు. కేవలం యాక్షన్ చిత్రాలకే పరిమితం కాకుండా ఫ్యామిలీ ఆడియన్స్‌ని మెప్పించే సినిమాలు తీసి అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరిస్తూ వస్తున్నారు. ఇటీవలే 'బ్లాస్ట్'తో మన బాక్సాఫీస్ సత్తా తగ్గలేదని మరోసారి నిరూపించారు. అయితే ఈ ప్రయాణం వెనుక ఆయన పడిన ఎన్నో కష్టాలు, అవమానాలు దాగి ఉన్నాయి. కెరీర్ ఆరంభంలో ఎదురైన ఒడిదుడుకులు, అవకాశాల కోసం చేసిన పోరాటాలు తనను రాటుదేలేలా చేశాయని ఆయన తరచూ గుర్తుచేసుకుంటుంటారు. తాజాగా ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన కెరీర్, పరిశ్రమలోని స్నేహితులు, తన జీవితంలో అత్యంత విషాదకర ఘటన గురించి వివరిస్తూ ఎమోషనల్ అయ్యారు.సినీ రంగంలో స్వార్థం లేని స్నేహితులు దొరకడం ఎంతో అరుదని పేర్కొన్న అర్జున్... జగపతిబాబుతో తనకు ఉన్న సన్నిహిత అనుబంధాన్ని ప్రస్తావించారు. అదే క్రమంలో దివంగత నటి సౌందర్యని గుర్తుచేసుకుంటూ ఆయన కంటతడి పెట్టించే విషయాలను షేర్ చేసుకున్నారు. అందానికి అందం, అంతకుమించిన అద్భుతమైన సహజ నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న సౌందర్య.. తనకు కేవలం ఒక కో స్టార్ మాత్రమే కాదని, జీవితంలో లభించిన అత్యుత్తమ స్నేహితురాలని అర్జున్ కొనియాడారు. 'ఒకరిని కోల్పోతే కలిగే శూన్యం ఎంతటిదో, 'ఐ మిస్ యూ' అనే చిన్న మాటకు ఎంతటి బరువైన అర్థం ఉందో సౌందర్య మన మధ్య లేకపోవడంతోనే నాకు తెలిసింది' అంటూ ఆయన ఎమోషనల్ అయ్యారు. సౌందర్య భౌతికంగా దూరమైన తర్వాతే తన జీవితంలో ఆమె ఎంతటి స్థానాన్ని ఆక్రమించిందో మరింత లోతుగా అర్థమైందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్జున్, సౌందర్య కలిసి నటించిన సినిమాలు వెండితెరపై ప్రత్యేకమైన ముద్ర వేశాయి. ముఖ్యంగా 1998లో వచ్చిన కుటుంబ కథా చిత్రం 'శుభవార్త', 2001లో విడుదలైన భక్తిరస చిత్రం 'శ్రీ మంజునాథ'లో వీరిద్దరి మధ్య కుదిరిన ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతగానో మెప్పించింది. కేవలం షూటింగ్‌లకే పరిమితం కాకుండా, తెరవెనుక కూడా ఒక ఆప్తురాలిగా సౌందర్య నిలిచారని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమలో ఎంత ఎదిగినా ఒదిగి ఉండే సౌందర్య వ్యక్తిత్వం, సహజ సిద్ధమైన నటన, మనుషులతో ఆమె మమేకమయ్యే తీరు ఎప్పటికీ మరువలేనివని అర్జున్ ఎమోషనల్ అయ్యారు. ఎన్ని సంవత్సరాలు గడిచినా సౌందర్య జ్ఞాపకాలు, ఆమెతో ఉన్న పవిత్రమైన స్నేహం తన గుండెల్లో శాశ్వతంగా నిలిచి ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.



# తొలిసారి 'హారర్ కామెడీ' బాటలో మాస్ మహారాజా

బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట మొదలైతే ఎలా ఉంటుందో మాస్ మహారాజా రవితేజ మరోసారి నిరూపించారు. ఇటీవల విడుదలైన 'ఇరుముడి' చిత్రం ఘనవిజయం సాధించి థియేటర్లలో కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఈ చిత్రం తాజాగా రూ. 200 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టింది. ఈ బ్లాక్‌బస్టర్ విజయాన్ని పురస్కరించుకుని చిత్ర బృందం విడుదల చేసిన ప్రత్యేక పోస్టర్ సైతం అభిమానులను విశేషంగా ఆకర్షిస్తోంది. సినిమా ఆరంభంలో బేబీ నక్షత్ర, రవితేజ, ప్రియా భవానీ శంకర్‌లపై చిత్రీకరించిన అన్‌సీన్ స్టిల్‌ను చిత్ర దర్శకుడు శివ నిర్వాణ పంచుకుంటూ సక్సెస్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న రవితేజ, తన భవిష్యత్ ప్రాజెక్టుల విషయంలో వేగాన్ని పెంచడమే కాకుండా ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే సరికొత్త పంథాను ఎంచుకుంటున్నారు. ఎప్పుడూ రొటీన్ మాస్, కమర్షియల్ ఫార్ములాకే పరిమితం కాకుండా, కెరీర్‌లోనే మునుపెన్నడూ చేయని వినూత్న ప్రయోగాలకు శ్రీకారం చుడుతున్నారు. ఈ సరికొత్త ప్రయాణంలో భాగంగా టాలీవుడ్‌లో వైవిధ్యమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న వివేక్ ఆత్రేయతో రవితేజ చేతులు కలిపారు. 'సరిపోదా శనివారం' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత వివేక్ ఆత్రేయ సిద్ధం చేసిన కథ రవితేజను అమితంగా ఆకట్టుకుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## తెలంగాణ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

--ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనం



అక్షరకలం బీబీనగర్

?అసెంబ్లీ సమావేశాల నిరసనలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కొండమడుగులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్సీ దిష్టిబొమ్మను దహనం చేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు పంజాల ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న దళిత నేతను దూషించడం బిఆర్ఎస్ అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అరిగే శ్రీధర్ బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చోలేటి భాస్కర చారి మృతి బాధాకరం

-- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



అక్షరకలం దేవరకొండ

దేవరకొండ మాజీ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు చోలేటి భాస్కర చారి మృతి బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండలో చోలేటి భాస్కర చారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. భాస్కర చారి స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా సమాజ సేవలో తనవంతు కృషి చేశారని, ఆయన మృతి స్వర్ణకార సంఘానికి, కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుడు కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్, కౌన్సిలర్ కేతావత్ రుప్లా నాయక్,నల్లగాసు నవీన్, జమీర్ బాబా,శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ సమక్షంలో తెరుచుకున్న ఈవీఎం గోదాం

### ఈవీఎంల భద్రతపై కలెక్టర్ సమీక్ష

### రాజకీయ పార్టీల సమక్షంలో గోదాం తనిఖీ

అక్షరకలం నల్గొండ

జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన ఎన్నికల గోదామును జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి మంగళవారం పరిశీలించారు. వివిధ పార్టీల తరపున హాజరైన ప్రతినిధుల సమక్షంలో ఈ వి ఎం గోదామును తెరిపించి గోదాంలో భద్రపరిచిన ఈ వి ఎం లు,వివి ప్యాట్లు చూపించారు. ఈవీఎం గోదాం వద్ద భద్రత, ఇతర విషయాలను జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్దేశించిన సమయాలలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్లు పరిశీలించడం తెలిసిందే. ఇందులో భాగంగానే ఈ వి ఎం గోదామును పరిశీలించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎండి. ముంతాజ్ అలీ, బిజెపి నుండి పి.లింగస్వామి, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి అద్దంకి రవి, బీఎస్పీ నుండి ఆర్. రవిశంకర్, టిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, సిపిఐ (ఎం) నుండి సైదులు, టిడిపి నుండి తేలు అన్న రవి, ఏఐఎంఐఎం ఉన్నారు.



## కాకులారానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్

గద్వాల టౌన్ అక్షరకలం:



విద్యారంగానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గద్వాల మండల పరిధిలోని కాకులారం గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ కేటాయించిన సందర్భంగా గ్రామ సర్పంచ్ జయరాములు, గ్రామస్తులు ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రతి నియోజకవర్గానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో విద్య అందించడంతో పాటు డిజిటల్ తరగతులు, ల్యాబ్‌లు, బస్సు, క్రీడా మైదానం, ఆధునిక వసతులతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాఠశాల నిర్మాణానికి రూ.11.85 కోట్ల వ్యయం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలను గద్వాలకు కేటాయించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవికి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, నాయకులు రామచంద్రుడు, చంద్రన్న, నాగార్జున, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హియరింగ్ సులభతరం చేసేలా చర్యలు ఉండాలి

### -- నల్గొండ జిల్లా పరిశీలకురాలు శ్రీదేవసేన

అక్షరకలం నల్గొండ



సర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి ధ్రువపత్రాలు సమర్పించాలో ముందే వారికి తెలియజేస్తే హియరింగ్ ప్రక్రియ సులభంగా పూర్తవుతుందని నల్గొండ జిల్లా ఎన్నికల ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర ఉన్నత విద్య కమిషనర్ ఏ. శ్రీదేవసేన అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, కేతేపల్లి మండలం కొర్లపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన 287, 88 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి సర్ క్రియను పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో బి ఎల్ ఓ, బిఎల్ఏలతో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్ల సంఖ్య, మ్యాపింగ్ కానీ ఓటర్లు, జాబితాలో తేడాలున్న ఓటర్లకు జారీ చేసిన నోటీసులు, హియరింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఓటరుకు నోటీసు ఎందుకు వెళ్లిందో, అందుకు ప్రతిగా వారు ఎలాంటి ధృవపత్రాలు సమర్పించాలో హియరింగ్ కి ముందే తెలియజేస్తే హియరింగ్ రోజు వాటిని తీసుకొని హాజరవుతారని అన్నారు. ఈ విషయంలో స్థానిక సర్పంచ్, బిఎల్ఏలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. నోటీసుల ప్రక్రియ సవ్యంగా నిర్వహించేందుకు బిఎల్ఎలు ,బిఎల్వోలు ఇల్లిల్లు తిరగాలని ,అప్పుడే నోటీసులు జారీ చేసిన వారందరి సమస్యను సులభంగా పరిష్కరించవచ్చని తెలిపారు .నోటీసులు జారీ చేసిన అనంతరం బిఎల్వోలు నోటీసు అందుకున్న ఓటర్లు అడిగితే ఎలాంటి ధృవపత్రాలు కావాలో చెప్పగలిగే స్థాయిలో ఉండాలన్నారు. నోటీసులు జనరేట్ అయిన వారందరికీ జారీ చేయాలని,అనవసరంగా దగ్గర పెట్టుకోవద్దని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఈ ఆర్ ఓ ఎస్ డిసి రమాదేవి, తహసిల్దార్ రమాదేవి, సర్పంచ్ కే. సైదిరెడ్డి, బిఎల్ ఓ ,బి ఎల్ ఏ లు, తదితరులు ఉన్నారు.

# ఒక్కరికి ఒకటే ఓటు

### రాజకీయ పార్టీల భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యబద్ధమైన జాబితా సాధ్యం

### వృద్ధులకు ఇంటి వద్దే విచారణ... క్షేత్రస్థాయి సమస్యలపై పార్టీల వినతి

### జిల్లాలో 15.16 లక్షల ఓటర్లు... 13.16 లక్షల మ్యాపింగ్ పూర్తి

### కలెక్టర్ బి. చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

పారదర్శక ఓటరు జాబితా రూపొందించడమే ఎన్నికల సంఘం ముఖ్య ఉద్దేశమని ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు మరియు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన అన్నారు.

మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్), ఓటరు జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధుల తో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. సర్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియ పై ముందుగా ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ జాబితా పరిశీలకు రాలకు వివరిస్తూ నల్గొండ జిల్లాలో జిల్లా యంత్రాంగం, సర్ ప్రక్రియను సవ్యంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నారని, ఎలాంటి ఇబ్బంది లేదని, సర్ లో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ మొదలుకొని కిందిస్థాయి బిఎల్ఓ వరకు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. అయితే మ్యాపింగ్ కానీ, పేర్లు, చిరునామా,తదితర విషయాలలో తేడాలున్న ఓటర్లకు జారీచేసిన నోటీసుల విషయంలో బిఎల్ఓ లకు సరైన అవగాహన లేనందువల్లా ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నోటీసులకు సమర్పించే ధ్రువపత్రాలు అలాగే ఓటర్లకు ఉన్న అపోహలను తొలగించడం, తదితర విషయాల్లో వార్తాపత్రికలు, స్థానిక ఛానల్స్ ద్వారా అవగాహన కల్పిస్తే బాగుంటుందని, 80 సంవత్సరాలకు పైబడి నోటీసు అందుకున్న ఓటర్లకు వారి ఇంటి దగ్గరే విచారణ నిర్వహిస్తే బాగుంటుందని ,రెండు ఓట్లు ఉన్న వారిని తొలగించి ఒకే చోట ఓటు హక్కు కల్పించాలని, ఓటరు జాబితా పరిశీలకు రాలి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఓటరు జాబితా పరిశీలకురాలు దేవసేన మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాను పూర్తి పారదర్శకంగా తయారు చేయాలన్నదే ఎన్నికల సంఘం ఉద్దేశమని, ఇందులో భాగంగా అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో ఉండాలని, అలాగే అర్హత లేని వారు జాబితాలో ఉండకూడదని, ఈ విషయంలో అధికారులతో పాటు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కలిసి పని చేస్తే సాధ్యమవుతుందని అన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు వారికి సంబంధించిన దృవపత్రాలను బిఎల్ఓ లకు






సమర్పించే విషయంలో బిఎల్ఓ, బిఎల్ఏ ఇద్దరు కలిసి నోటీసు జారీ చేసిన వారి వద్దకు వెళ్లి ఎలాంటి ధ్రువపత్రాలు కావాలో ముందే తెలియజేయాలని, మ్యాపింగ్ కాని , జాబితాలో పేరు ఉండి చిరునామా దొరకనీ , సరైన ధృవపత్రాలు లేని వారి విషయంలో పేరు పేరును జాగ్రత్తగా పరిశీలించి వారితో సంబంధం ఏర్పరచుకొని వారి సమస్యను పరిష్కరించేలా ఈఆర్వో,ఏ ఈ ఆర్ ఓ లు చర్యలు తీసుకోవాలన్నారు .నోటీసులకు జారీ చేసిన వారి కి నిర్వహించే హియరింగ్ కేంద్రాల వద్ద బిఎల్వోలు, అలాగే రాజకీయ పార్టీల తరఫున వారి ప్రతినిధులు ఉంటే అర్హులైన ఏ ఒక్కరి పేరు జాబితా నుండి తొలగిపోవడానికి అవకాశం లేదని చెప్పారు. ఈఆర్వో, ఏఈఆర్వోలు ప్రతి బిఎల్ ఓ తో వారి పరిధిలో జారీ చేసిన నోటీసులు ,అందుకున్న వారి వివరాలు, అలాగే నోటీసులకు సమాధానం ఇస్తూ ధ్రువపత్రాలు సమర్పించిన వారు, నోటీసులకు సమాధానం లేని రాని వారి విషయంలో తీసుకుంటున్న చర్యలు, నోటీస్ అందుకున్న ఓటర్లు ఎలాంటి ధ్రువపత్రాలు సమర్పిస్తున్నారు అన్న విషయాలపై క్షుణ్ణంగా సమీక్షించాలన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైతే ఒకటికి రెండుసార్లు అవగాహన కల్పించాలని ,బిఎల్ఓ స్థాయిలో ఎవరు నిర్లక్ష్యంగా ఉండవద్దని, అలా ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఒక ఓటర్ కు రెండు చోట్ల ఓటు హక్కు లేకుండా నోటీసు జారీ చేసి ఒక చోటే ఓటు హక్కు ఉండేలా చూడాలని, సర్ ప్రక్రియలు ఎక్కడైనా సమస్యలు ఉంటే అలాంటి వాటిని రాజకీయ పార్టీల ప్రతినిధుల దృష్టికి కూడా తీసుకువెళ్లి పరిష్కరించాలని చెప్పారు. ఎన్నికల జాబితా తయారీ అనుమానాస్పద కార్యక్రమం కాదని,పూర్తి పారదర్శకంగా, అందరికీ తెలియజేసి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, సర్ ప్రక్రియ పూర్తి ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతుందన్నారు . జాబితా తయారీలో ఈ ఆర్వోలు, ఏ ఈ ఆర్ వో లు పూర్తి జాగ్రత్తగా ఉండాలని, అలాగే పార్టీల ప్రతినిధుకలిసి పని చేస్తే తప్పులు లేని జాబితా తయారవుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. పోలింగ్ కేంద్రాలు, ఓటర్లు, నియోజకవర్గాలు, ఈఆర్వోలు, ఏఈఆర్ఓ లు, బిఎల్ఓ, బిఎల్ఏ నియామకం, సర్ లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని వివరాలన్నింటినీ వివరించారు. జిల్లాలో రేషనలైజేషన్ తర్వాత 1861 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రానికి బిఎల్ఓ ను నియమించడం జరిగిందని, అలాగే 5889 మంది బిఎల్ఎలు ఉన్నారని ,15,16,253 మంది ఓటర్లు ఉండగా, 13 లక్షల, పదహారువేల, 860 మంది ఓటర్ల మ్యాపింగ్ జరిగిందని, 13,57,618 ఎన్యుమరేషన్ ఫామ్స్ ను డిజిటలైజేషన్ చేశామని, జిల్లాలో మహిళా పురుష ఓటర్ల నిష్పత్తి 1017 గా ఉందని,762 మంది సీనియర్ సిటిజన్లు, 28,718 దివ్యాంగ ఓటర్లు ఉన్నారని, మ్యాపింగ్ కానీ, ఓటరు జాబితాలో చిరునామా, వయసు తదితర విషయాలలో తేడాలున్న 2,28,939 మంది ఓటర్లను గుర్తించి వారికి నోటీసులు జారీ చేశామని, విచారణ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. నోటీసుల జారీ, హియరింగ్ పై ఈనెల 5,6 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ,దేవరకొండ సబ్ కలెక్టర్, ఐఏఎస్ అధికారి కరోలిన్ చింగ్ థియాన్ మావి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఈఆర్వోలు, ఏఈఆర్ఓ లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎంఐఎం గౌస్ మోహియుద్దీన్, బిజెపి నుండి పి. లింగస్వామి, బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, కాంగ్రెస్ నుండి ఎండి ముంతాజ్ అలీ, సిపిఎం నుండి సైదులు, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి రవి, బీఎస్పీ నుండి రవిశంకర్, ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలి

### స్పెషల్ అబ్జర్వర్ శ్రీదేవసేన

### కలెక్టరేట్‌లో ఈఆర్వోలు, ఏఈఆర్‌ఓలతో సమీక్ష

### -క్షేత్రస్థాయిలో సమస్యలు రాకుండా బిఎల్‌ఓలకు మళ్లీ శిక్షణ

### నోటీసుల ఇచ్చే ముందే ఓటర్లకు స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆదేశం

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో ఈఆర్వో, ఏఈఆర్వోలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని నల్గొండ జిల్లా ఎన్నికల ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన అన్నారు. మంగళవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) పై ఈఆర్వోలు, ఏఈఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. సర్ ప్రక్రియలో ఈ ఆర్ ఓ, ఏఈఆర్ఓ లు ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, అలాగే జాబితాలో పేర్లు, చిరునామా, తదితర విషయాల్లో తేడాలున్న ఓటర్లకు జారీచేసిన నోటీసుల విషయంలో ఓటరు సరైన ధ్రువపత్రాలు సమర్పించే విషయంలో అవసరమైతే బిఎల్ఓ లకు మరోసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ప్రతివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించే సమావేశంలో సర్ పై ఎప్పటికప్పుడు వచ్చే నూతన విషయాలన్నింటిపై తెలియజేయాలని, ఓటరు జాబితా పై అభ్యంతరాలు, ఫిర్యాదుల గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించిన షెడ్యూల్ వివరాలు, ధ్రువపత్రాలతో హియరింగ్ కు హాజరయ్యే వివరాలు, తదితర విషయాలపై విస్తృత ప్రచారం కల్పించాలని చెప్పారు. అయితే ఓటరుకు నోటీసులు జారీ చేసే ముందే సంబంధిత ఓటరు ఎక్కడున్నారో గుర్తించి ఎలాంటి ధ్రువపత్రాలు అవసరమో వారికి అవగాహన కల్పించి హియరింగ్ కి హాజరయ్యేలా చూస్తే నోటీసులు జారీ చేసిన వారి సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎక్కడ తేడాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఓటరు జాబితా తయారీ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్న అంశమని, అందువల్ల ఈఆర్ఓ, ఏ ఈఆర్వోలు దీనికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించడంపై దృష్టి సారించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం సర్ అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ గడువు తేదీని పొడగించినందున ఎన్నికల ఓటరు జాబితా పరిశీలకురాలి ఆదేశాల మేరకు నోటీసు జారీ చేసే ముందే ఎలాంటి ధ్రువపత్రాలు ఓటరు తీసుకురావాలో ఓటరుకు తెలియజేయడం జరుగుతుందని, అనంతరం హియరింగ్ ప్రక్రియను పూర్తి చేస్తామని, అలాగే ఈ అంశాలపై విస్తృత ప్రచారం కల్పిస్తామని, అవసరమైతే హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అవసరమైన డాక్యుమెంట్ల విషయాన్ని తెలియజేస్తామని, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించారు. నల్గొండ ఆర్డిఓ ఈఆర్వో వై. అశోక్ రెడ్డి, నకిరేకల్ ఈఆర్వో రమాదేవి, చండూరు ఆర్డీవో, మునుగోడు ఈఆర్వో శ్రీదేవి, నాగార్జునసాగర్ ఈఆర్వో, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండ సబ్ కలెక్టర్, ఈఆర్వో. కరోలినా చింగ్ థియాన్ మావి, మిర్యాలగూడ ఈఆర్ఓ తరఫున తహసిల్దార్ శ్రీనివాసులు, వారి నియోజకవర్గం ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు, మ్యాపింగ్ వివరాలు, జారీ చేసిన నోటీసులు, హియరింగ్ కు హాజరైన వారి వివరాలు తెలియజేశారు. శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీఠ..

### సర్పంచ్ మంజుల,
### మండల అధ్యక్షులు జనార్ధన్...
### స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...
### -గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దా..
### -గ్రామానికిబస్సు సౌకర్యం కల్పిస్తా..
### -ప్రజల్లోకి వెళ్లి ప్రజలు సమస్యలు తీరుస్తా...
### -బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేస్తాం...
### -అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు..

**తిరుమలగిరి సెప్టెంబర్ 8 (అక్షర కలం)**

తిరుమలగిరి; మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని సర్పంచ్ కుంభం మంజుల సతీష్ గౌడ్ అన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ కార్డు పంపిణీ చేశారు. గత ప్రభుత్వంలో పది సంవత్సరాలు పాలించిన కూడా ఏ ఒక్క





రేషన్ కార్డు కూడా అమలు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినాక రెండు సంవత్సరాలోనే అర్హులైన నిరేత్వతులందరికీ ఆహార భద్రత కార్డులను అందజేశారని అన్నారు. అంతేకాకుండా నిరుపేదలు దొడ్డు బియ్యం తింటున్నారని ఉద్దేశంతో మనిషికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.మహిళల కోసం ఉచిత కరెంటు, వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

**గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..**

వెలిశాల గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. సర్పంచ్ గా గెలిచినంక గ్రామంలో సిసి రోడ్లు, నూతన గ్రామపంచాయతీ భవనం, వంటి అనేక అభివృద్ధి పనులు చేశానని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాల అతీతంగా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.

**గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తా...**

గ్రామంలో కళాశాలకు వెళ్లే విద్యార్థులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, వృద్ధులకు బస్సు లేక ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తానని అన్నారు.

**ప్రజల మధ్యలోకి వెళ్లి ప్రజా సమస్యలు తీరుస్తా...**

గ్రామపంచాయతీ రాకుండా తానే స్వయంగా ప్రజల మధ్యలోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేస్తాం.. మండల అధ్యక్షుడు సుంకర జనార్ధన్.. వెలిశాల గ్రామానికి బతుకమ్మ సందర్భంగా మహిళలు ఆడుకోవడానికి స్థానిక ఎమ్మెల్యే సామెత గారికి తీసుకువెళ్లి బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేస్తానని అన్నారు.రొండో విడుత ఇందిరమ్మ ఇళ్లలను గ్రామాల్లో 25 ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే చొరవతో అర్హులైన ప్రజలందరికీ అందిస్తామని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక బీఆర్ఎస్ ,బిజెపి నాయకులు ధర్నాలు చేపడుతున్నారని అన్నారు. గత పది సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క ఇల్లు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినంక రెండు సంవత్సరాల్లోనే ప్రతి గ్రామానికి అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళను కట్టించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, అంతేకాకుండా సన్న వడ్ల కు కింటాకు 500 రూపాయలు బోనస్ ఏ రాష్ట్రంలో, ఏ దేశంలో కల్పించిన విధంగా రైతులకు 500 రూపాయల బోనస్ కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు. రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ షేక్ జాన్ మమ్మద్, ఉప సర్పంచ్ వెంకటమ్మ, పాలకవర్గ సభ్యులు, తిరుమలగిరి మున్సిపాలిటీ కౌన్సిలర్ యాదగిరి, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సుభద్ర, మహిళా సంఘం అధ్యక్షురాలు పులిమామిడి శోభ, వివో ఆకల సరస్వతి, మహిళా సంఘం నాయకురాలు చిత్తలూరు జ్యోతి, రేషన్ డీలర్ ఆకుల మంజుల, నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు సంకేపల్లి దామోదర్ రెడ్డి గౌడ్ చర్ల చిన్న గౌడ్ షేక్ సైదా, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## డీజేలపై నిబంధనలు పాటించాల్సిందే

### అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు:
### సీఐ నాగేశ్వరరావు..



**తిరుమలగిరి సెప్టెంబర్ 8 (అక్షర కలం)**

తిరుమలగిరి: గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్‌ల వినియోగంపై ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. తిరుమలగిరిలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో ఉత్సవ కమిటీలు, విగ్రహ తయారీదారులు, డీజే నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డీజేల అధిక శబ్దం వల్ల వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారికి ఇబ్బందులు కలిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో శబ్ద కాలుష్యానికి కారణమయ్యే విధంగా సౌండ్ సిస్టమ్‌లను వినియోగించరాదని సూచించారు. ప్రభుత్వం, పోలీస్ శాఖ నిర్దేశించిన శబ్ద పరిమితులు, సమయ నిబంధనలను ఉల్లంఘిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవ కమిటీలు డీజే నిర్వాహకులకు నిబంధనలపై ముందుగానే అవగాహన కల్పించాలని, నిమజ్జన ఊరేగింపుల్లో కూడా శాంతిభద్రతలకు భంగం కలగకుండా వ్యవహరించాలని కోరారు. యువత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని సీఐ నాగేశ్వరరావు సూచించారు. గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు.

## వంద ఏళ్ల వయసులో కూలిన నీడ

### --ఇంటి పైకప్పు కూలి 100 ఏళ్ల వృద్ధురాలికి తప్పిన ప్రమాదం
### కన్నపేగు నిర్లక్ష్యంపై సామాజిక కార్యకర్తల ఆగ్రహం

**అక్షరకలం యాదాద్రి భువనగిరి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సమ్మద్ చౌరస్తాలో మంగళవారం ఘోర ప్రమాదం తప్పింది. వంద సంవత్సరాల వయస్సు కలిగిన బచ్చు సక్కుబాయి అనే వృద్ధురాలు



నివాసముంటున్న శిథిలావస్థకు చేరిన ఇంటి పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. ప్రమాద సమయంలో ఆమె ఆరుబయట కూర్చుని ఉండటంతో స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడింది.

**ఒంటరి జీవితం..**

సక్కుబాయికి ఒక కుమారుడు (నరేందర్), కుమార్తె ఉన్నప్పటికీ ఆమె ఒంటరిగానే నివసిస్తోంది. కేర్‌టేకర్‌ను ఏర్పాటు చేశానని కుమారుడు చెబుతున్నప్పటికీ, ఆమె ఆలనాపాలనా చూసేవారు కరువయ్యారు. సదరు భవనం ప్రమాదకరంగా ఉందంటూ రెండేళ్ల క్రితమే మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేసినా, కుటుంబ సభ్యులు దాన్ని తొలగించకుండా నిర్లక్ష్యం వహించారు.

**-స్పందించిన సామాజిక కార్యకర్తలు..**

విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్తలు కొడారి



వెంకటేష్, మహ్మద్ ఇంతియాజ్, చల్ల గురుగుల రఘుబాబు, బొబ్బిలి ఉమా మహేశ్వర్లు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వృద్ధురాలిని ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. ?అనంతరం భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డికి సమాచారం అందించి, ఆయన ఆదేశాల మేరకు సక్కుబాయిని రాయగిరిలోని 'సహృదయ అనాథ వృద్ధాశ్రమం'లో చేర్పించారు. పండుటాకు లాంటి తల్లిని ఒంటరిగా వదిలేసిన కుమారుడిపై 'వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం - 2007' ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు.

## సంగెం గ్రామంలోభూ భారతి భూమి రి సర్వే పై ప్రజలకు అవగాహన..



**తుంగతుర్తి సెప్టెంబర్ 8 (అక్షర కలం)**

భూభారతి కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో చేపడుతున్న భూ రీ సర్వే తో భూ సంబంధిత సమస్యలు పరిష్కారం అవుతాయని తాసిల్దార్ దయానంద అన్నారు. మంగళవారం మండలంలోని సంగెం గ్రామంలో భూభారతి భూ రిసర్వే కార్యక్రమం పై గ్రామ సర్పంచ్ కలకోట్ల మల్లేష్‌అధ్యక్షతన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భూమికి సంబంధించిన గ్రామ హద్దులు ఇతరత్రా సమస్యలు భూ రిసర్వే తో సర్వే నెంబర్లతో కూడిన గ్రామ మ్యాప్ , రైతుల భూ పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చలపతి, ఏపిఎం సందీప్ కుమార్, ఏపీవో కృష్ణయ్య, వివిధ శాఖల అధికారులు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, రైతులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహం.. సంకల్పసిద్ధి బ్యాగుల పంపిణీ

**మహబూబ్ నగర్. సెప్టెంబర్. 8 అక్షర కలం :**

ఫిలడెల్ఫియా తెలంగాణ అసోసియేషన్ అమెరికా ఆధ్వర్యంలో గాజులపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరానికి హాజరవుతున్న విద్యార్థులకు ప్రోత్సాహకంగా సంకల్పసిద్ధి బ్యాగులు, వాటర్ బాటిళ్లు, జామెట్రీ బాక్సులను పంపిణీ చేశారు. వేసవి శిక్షణ తరగతులకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా హాజరవుతున్న విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్నారై ఫోరం ప్రతినిధి రవిప్రకాష్ మే రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాలలో విద్యావారధి, కలం డైరీ తదితర కార్యక్రమాలతో పాటు సంకల్పసిద్ధి, ఎన్ఎంఎంఎస్ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు



చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తిని పెంచేందుకు వచ్చే నెల 11వ తేదీన ప్రతిభావంతులైన విద్యార్థులను ఉత్తర భారతదేశ పర్యటనకు తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు. ఈ పర్యటన విద్యార్థులకు కొత్త అనుభవాలను, విజ్ఞానాన్ని అందించడంతో పాటు ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**ఐఏఎస్, జేఈఈ, ఐఐటీ లక్ష్యంగా..**

సంకల్పసిద్ధి కార్యక్రమంలో భాగంగా ప్రతిభ కలిగిన 100 మంది విద్యార్థులను ఎంపిక చేసి 'సూపర్ 100'గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో వారిని ఐఏఎస్, జేఈఈ, ఐఐటీ వంటి ఉన్నత విద్య, పోటీ పరీక్షల్లో రాణించే స్థాయికి తీసుకెళ్లడమే సంకల్పసిద్ధి లక్ష్యమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణతో పాటు అవసరమైన ప్రోత్సాహాన్ని అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణారెడ్డి, కరుణాకర్, పీటీఏ ప్రతినిధి సాయి, ఎన్నారై సమన్వయకర్తలు మహిపాల్‌రెడ్డి, నరసింహ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అధ్యాపకులు.. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘన సన్మానం

**మహమ్మదాబాద్. సెప్టెంబర్ 8 అక్షర కలం**

: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ కళాశాల మహమ్మదాబాద్‌లో షష్ట్యాబ్ది స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యాపక బృందాన్ని ఘనంగా సన్మానించారు. అదే విధంగా కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను నగదు బహుమతులతో సత్కరించారు.

కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన సావిత 975 మార్కులు, వర్షిత 962, బాలరాజ్ 952, శిరీష 903 మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చినందుకు వారిని షష్ట్యాబ్ది విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారికి మార్గనిర్దేశం చేసిన అధ్యాపక బృందానికి సంఘం తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా షష్ట్యాబ్ది స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయానంద రెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ కళాశాలల్లో మహమ్మదాబాద్ కళాశాల అత్యధిక మంది విద్యార్థులతో కొనసాగడం అభినందనీయమన్నారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తమ కమిటీ తరఫున కృషి చేస్తామని తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల సంఖ్యతో పాటు విద్యా ఫలితాల్లోనూ కళాశాల ముందంజలో ఉండటం సంతోషకరమన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి, సర్పంచ్ రాంలాల్, షష్ట్యాబ్ది సంఘం సభ్యులు విజయానంద రెడ్డి, రామ్‌రెడ్డి, ముంతాజ్, అనంతయ్య, బాలరాజ్, శీను, వేణుగౌడ్, గ్రామ పెద్దలు, అధ్యాపకులు ఫాషా, వెంకటయ్య, రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నీలకంఠ స్వామి ఆలయంలో వైభవంగా శ్రావణమాసోత్సవాలు

### ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న ఆలయ ప్రాంగణం
### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్‌రెడ్డి

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 8 (అక్షర కలం): మహబూబ్‌నగర్ నగరంలోని వీరన్నపేటలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ నీలకంఠ స్వామి దేవస్థానంలో 75వ సంవత్సర వజ్రోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న శ్రావణమాసోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

ప్రత్యేక పూజా కార్యక్రమాలకు మహబూబ్‌నగర్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తూ భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాలు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.



ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. నీలకంఠ స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ముఖ్య అతిథులు ఆకాంక్షించారు.

శ్రావణమాసోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయంలో పండుగ వాతావరణం నెలకొంది. 75వ సంవత్సర వజ్రోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# ధాన్యం నిల్వ చేయడానికి గోదాముల నిర్మాణాలకు స్థల పరిశీలన చేయాలి.....

## - అక్టోబర్ 01 తేదీన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సన్నద్ధం కావాలి.....

## - జిల్లా అదనపు కలెక్టర్ నగేష్....

మెదక్,సెప్టెంబర్ 08(అక్షర కలం)

వానాకాలం ధాన్యం సీజన్-2026 ను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నగేష్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో సివిల్ సప్లై, వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన గోదాముల నిర్మాణాల కోసం అనువైన స్థలాలను పరిశీలించాలని సంబంధిత ఆర్డిఓ లను తాసిల్దారులను ఆదేశించడం జరిగింది అన్నారు.జిల్లాలో ధాన్యం దిగుబడికి అనుగుణంగా నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వ స్థలాలు, వ్యవసాయ మార్కెట్ యార్డులు తదితర ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి పరిశీలన



చేయాలన్నారు.గోదాముల నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతులు, రవాణా సౌకర్యాలు, రైతులకు అందుబాటులో ఉండే విధంగా స్థలాల ఎంపికపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, చెప్పారు. అదేవిధంగా అక్టోబర్ మొదటి వారంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని,రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించేలా విస్తృత అవగాహన కల్పించలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు, ధాన్యం నాణ్యత పరీక్షించే పరికరాలు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు పారదర్శకంగా, వేగవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు, నిల్వ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ , ఇన్చార్జి జిల్లా మార్కింగ్ అధికారి ప్రసాద్ రావు,సివిల్ సప్లై అధికారులు నిత్యానంద, జగదీష్, డి ఆర్ డి వో శ్రీనివాస్ రావు, డి సి ఓ పద్మ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో ఆరోగ్య సేవలు బలోపేతం చేసే దిశగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనిచేస్తుంది..... - డిసిహెచ్ ఎస్ డాక్టర్ శివ దయాల్.....



మెదక్, సెప్టెంబర్08(అక్షరకలం)

మంగళవారం రామాయంపేట సిహెచ్సి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలపై క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నూతన వైద్యులు గా బాధ్యతలు చేపట్టిన వివిధ రకాల వైద్య నిపుణుల వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా డి సి హెచ్ ఎస్ డాక్టర్ శివ దయాల్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం పనిచేస్తుందని డిఎం అండ్ హెచ్ గణేశ్వర్. ప్రతిరోజు జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను , వైద్య సిబ్బంది పనితీరును పరిశీలించి తగు సూచనలు సలహాలు అందిస్తున్నారని చెప్పారు.అందులో భాగంగానే ఈరోజు రామాయణపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించడం జరిగిందని సిబ్బంది విధి నిర్వహణ, నూతనంగా వివిధ రకాల వైద్య నిపుణులు బాధ్యతలు స్వీకరించడం జరిగిందని వృత్తి యందు క్రమశిక్షణ నిబద్ధతతో విధులు నిర్వహించాలని ఆదేశించామని చెప్పారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించడం జరిగిందన్నారు. వివిధ వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రజలు ఎవరైనా తీవ్రమైన జ్వరాలతో బాధపడినట్లయితే ఆ ప్రాంతానికి హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి వారికున్న వ్యాధులకు అనుగుణంగా చికిత్సలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించాలి....

## - పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి....

## - మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్...

మెదక్, సెప్టెంబర్ 08(అక్షరకలం)

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి, సహజ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కోరారు. మంగళవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ),మెదక్ జిల్లా ఆధ్వర్యంలో



పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని కోరుతూ గోడపత్రికలను అదనపు కలెక్టర్ , నగేష్ , డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారిణీ మాధురి,హౌసింగ్ పీడీ మాణిక్యం, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి తో కలిసి అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ), రసాయన రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను చెరువులు,కుంటల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. నీటి కాలుష్యం ద్వారా పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. ప్రజలు పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా నీటి వనరులను, ప్రకృతిని కాపాడేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.వినాయక చవితి సందర్భంగా భక్తి భావంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. సహజంగా కలిసిపోయే మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పండుగను పర్యావరణహితంగా నిర్వహించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ రామచంద్ర రాజు, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# .ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్న ఎమ్మెల్సీ దిష్టిబొమ్మ దహనం



అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 08:

అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీరుకు నిరసనగా ఈరోజు రాంపూర్ క్రాసింగ్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, ఎమ్మెల్సీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా డీసీసీ జనరల్ సెక్రెటరీ రంగు అశోక్ గౌడ్ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా రంగు అశోక్ గౌడ్ మాట్లాడుతూఎమ్మెల్సీ స్థాయిలో ఉండి కాంగ్రెస్ పార్టీని, కాంగ్రెస్ నాయకులను కించపరిచేలా మాట్లాడడం సిగ్గుచేటు. ప్రజా సమస్యలు వదిలేసి ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేయడం ఆయన అహంకారానికి నిదర్శనం.కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దు. వెంటనే ఆ ఎమ్మెల్సీ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఇదే తరహాలో దిష్టిబొమ్మలను దహనం చేస్తాం, పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం" అని హెచ్చరించారు.ఈ ధర్నా, దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో నంగునూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు మరణాన్ని కోరిన వీర్లపల్లి శంకర్ పై వెంటనే కేసు నమోదు చేయాలి .. నంగునూరు మండలం బి ఆర్ఎస్ నాయకులు



అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 08:

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరణాన్ని కోరుకుంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై వెంటనే కేసు నమోదు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకుని అరెస్టు చేయాలని కోరుతూ ఈరోజు నంగునూరు మండల బి ఆర్ స్ పార్టీ నాయకులురాజగోపాలపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మండల బి ఆర్ స్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం కోసం 14 ఏళ్లు పోరాడి తెలంగాణ సాధించిన మహనీయుడు కేసీఆర్ అలాంటి వ్యక్తి చనిపోవాలని ఒక ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి కోరుకోవడం అత్యంత దారుణం, అమానుషం. ఇది తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య. రాజకీయ విమర్శలు వేరు,చావును కోరుకోవడం వేరు. కాంగ్రెస్ పార్టీలో అహంకారం పెరిగిపోయింది. వెంటనే వీర్లపల్లి శంకర్ పై రాజ/రూ అట్రాసిటీ, ప్రాణహాని చేసే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు మీకు పట్టవా

## బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు వల్లపు రెడ్డి రజనీకర్ రెడ్డి



అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 08:

నంగునూరు మండల బీజేపీ అధ్యక్షుడు చౌదూరి వెంకటరామిరెడ్డి అధ్యక్షతన ఈరోజు మండల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న అరకొర కరెంటుపై, రైతుల భూములను 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చడంపై, విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో ప్రభుత్వ వైఫల్యంపై తీవ్రంగా విమర్శించారు. నిన్న అసెంబ్లీ ముందు మహిళా ఎమ్మెల్యేలు ఉన్నా సరే, మాజీ మంత్రి హరీష్ రావు టీ-షర్టు విప్పి నిరసన తెలపడం సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తుందని ప్రశ్నించారు. స్పీకర్ ను సైతం ఇష్టారీతిగా దూషించడం, అసెంబ్లీలో మాట్లాడాల్సిన విషయాలను బయట బట్టలు విప్పి నిరసన తెలపడం సిగ్గుచేటని అన్నారు. ఎల్-నినో ప్రభావంతో వర్షాలు లేక రైతులు అల్లాడుతుంటే, మేము కాళేశ్వరం కట్టామని చెప్పుకునే ప్రతిపక్ష బీఆర్ఎస్, మేము రైతు పక్షపాతులం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం కాలువల ద్వారా అయినా నీళ్లు ఇవ్వాలన్న ఆలోచన లేకుండా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు 22-ఏ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ పై ధర్నా చేస్తుంటే, ఆ వార్త బయటకు రాకుండా ఉండేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి నాటకం ఆడుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పరకాల తిరుపతిరెడ్డి,మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు భూపాల్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు కోల సతీష్, మండల కోశాధ్యక్షుడు బూరుగు శ్రీనివాస్ గౌడ్,కిసాన్ మోర్చా జిల్లా కమిటీ సభ్యుడు జీడిపల్లి రజనీకర్ రెడ్డి,బీజేపీ సీనియర్ నాయకులు ఎన్నరాజయ్య,గంధం పరమేష్ రెడ్డి,సల్ల సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి వంగ రాజేశ్వర్ రెడ్డి ఆపన్నహస్తం

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 08:

చిన్నకోడూరు మండలం కస్తూరిపల్లి గ్రామానికి చెందిన కేశబోయిన ఎర్ర మల్లయ్య గారు మృతి చెందిన విషయం పడిగే లింగం ద్వారా వంగ రాజేశ్వర్ రెడ్డి కి తెలియగా, వెంటనే స్పందించారు. మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తూ ?5,000 (ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించారు.కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు తనవంతు సహాయం అందిస్తూ, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలుస్తున్న వంగ రాజేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పడిగే లింగం, అనకొండ మనోజ్ గౌడ్, పోచబోయిన కిషోర్, అనంతోజు చరణ్ కుమార్, తేలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయం లాంటి అసెంబ్లీ ని అవమాన పరుస్తున్న కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలు ..దాసరి పవన్

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 08:

ఈ రోజు జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి పవన్ మాట్లాడుతూ దేవాలయం లాంటి అసెంబ్లీ లో ఇప్పుడు వున్నా పెద్ద సమస్యలు 22 ఏ జాబితా, నిరుపేద విద్యార్థుల పీజు రియశీబర్మెంట్,కాలేజీ పీజు బకాయిలు,రైతులకు యూరియా కొరత గురించి చర్చించకుండా ప్రజల సొమ్ము కొల్లాగొడుతూ భూ కబ్జాలకు పాలుబడుతూ ప్రభుత్వ భూములను తెగనమ్ముకుంటూ వీధి రౌడీళ్లలాగా చొక్కాలు విప్పుకుని తన్నుకుంటున్నారంటే మిమ్మల్ని బజారు గుండాలు అనాలా ఏమనాలో మీ విజ్ఞతకే వదిలేస్తున్న,మిమ్మల్ని చూసి యావత్ తెలంగాణా సిగ్గుపడుతుంది. రాష్ట్ర యువత కు ఏమి సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. అని ప్రశ్నిస్తా వున్నాను అసెంబ్లీ అన్న భారత రాజ్యాంగం అన్న మీకు ఏమాత్రం గౌరవం వున్నా తక్షణమే రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పి ప్రజా సమస్య లు అసెంబ్లీ లో చర్చించి పరష్కరించే విధంగా కృషి చేయాలనీ జనసేన పార్టీ పక్షాన డిమాండ్ చేస్తావున్నాము.లేని యడల మీ పదవులు వుడగొట్టే విధంగా ప్రజలతో కలసి పోరాడతామని హెచ్చరించడం జరుగుతుంది.




# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దయతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి .. ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 08:

ఈ రోజు చిన్నకోడూరు మండలం విఠలాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘము ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి గ్రామ సర్పంచ్ నాగరాణి ఎల్లం మరియు గ్రామస్తుల ఆహ్వానం మేరకు అమ్మవారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన చిన్నకోడూరు, నంగునూర్ మండలల ఏఎంసి చైర్మన్ లు మీసం మహేందర్ యాదవ్, దేవులపల్లి యాదగిరి,ర్ టీ ఎ మెంబెర్ సూర్య వర్మ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ వారి దయతో విఠలాపూర్ గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని పాడి పంటలు సమావృద్ధిగా పండాలని అమ్మ వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ యాదవ రెడ్డి,డీసీసీ ప్రధాన కార్యదర్శి సందబోయిన పర్శరాం యాదవ్,సీనియర్ నాయకులు చంద్, కొమ్ము ప్రశాంత్,నారాయణ్ రెడ్డి, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955

అక్షరకలం
తెలుగు దినపత్రిక
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనపై నియోజకవర్గ వ్యాప్తంగా. గులాబీ సైన్యం పోరాటం

**అక్షర కలం / భద్రాచలం**



వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనకు వ్యతిరేకంగా భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా వారం రోజులపాటు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాలపై నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులుమానే రామకృష్ణ మాట్లాడుతూ. వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనపై నియోజకవర్గ వ్యాప్తంగా గులాబీ సైన్యం వారం రోజులపాటు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కాదు. రాక్షస పాలన నడుస్తోంది అని విమర్శించారు. రాహుల్ గాంధీ బ్లాక్ టీషర్ట్ వేసుకొని పార్లమెంట్‌కు వెళ్లవచ్చు. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల టీషర్టు, నల్ల చీరలు ధరించి అసెంబ్లీకి వెళ్లకూడదా. అని ప్రశ్నించారు. అసెంబ్లీ బయట ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అడ్డుకోవడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ నేతతాతామధు అరెస్టులనుతీవ్రంగాఖండిస్తున్నామని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులు చేయడం సిగ్గుచేటని అన్నారు.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు అభివృద్ధి కోసం పార్టీ మారానని చెప్పారని, ఇప్పటివరకు నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం నుంచి వాజేడు వరకు రోడ్లపై కనీసం తట్ట మట్టి కూడా పోయలేదని విమర్శించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి రామాలయ అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ప్రతిరోజూ వేలాది ఇసుక లారీల రాకపోకల ద్వారా వస్తున్న ఆదాయం ఎవరి ఖాతాలోకి వెళ్తుందో ప్రభుత్వం స్పష్టం చేయాలని ప్రశ్నించారు. తాళ్లపేరు ప్రాజెక్టు కుడి కాలువ, ఎడమ కాలువ పూడికతీత పనులను ఎందుకు ప్రారంభించలేదో ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.భద్రాచలం నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఎమ్మెల్యే అధికారాన్ని ఆస్వాదిస్తున్నారని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు గులాబీ సైన్యం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాల్సిందే అని డిమాండ్ చేశారు.

**గులాబీ సైన్యానికి అభినందనలు**

వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనకు వ్యతిరేకంగా వారం రోజులపాటు నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను విజయవంతం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం నాయకులు, యువజన విభాగం నాయకులు, అభిమానులకు వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ పోరాటం ఇక్కడితో ఆగదని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, కోటగిరి ప్రమోద్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, వార్డు మెంబర్ కావూరు గోపి, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, కొల్లం జయ ప్రేమ్ కుమార్, అయినవోలు పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఘనంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు.

### కోరం కనకయ్య పై పూల వర్షం కురిపించిన పార్టీ నాయకులు మహిళా కార్యకర్తలు.

**ఇల్లందు ప్రతినిధి:-**

ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య 65వ జన్మదినం సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య లక్ష్మీ దంపతులు తొలుత ఇల్లందు ప్రముఖ పుణ్యక్షేత్రమైన హరిహర క్షేత్రానికి విచ్చేసిన వారిని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు, నాయకులు కార్యకర్తలు పూలదండలు వేసి శాలువాలను కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం హరి హర క్షేత్రం ప్రధాన పూజారులు మంత్రాలను జపిస్తూ కోరం కు తలపాగా చుట్టి హరిహర క్షేత్రానికి ఆహ్వానించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇల్లందు పాత బస్టాండ్ లోని అయితే ఫంక్షన్ లో జరిగిన ప్రజాప్రతినిధులు వార్డు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పార్టీ నాయకులు అభిమానులతో తన జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం ఇల్లందు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు పండ్లు బ్రెడ్లను అందించారు. ఆయన జన్మదిన సందర్భంగా తొమ్మిది కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాపు కార్యాలయం ఎదుట జరిగిన సభలో కోరం కనకయ్య జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరుఅంగ రంగ రంగ వైభవంగా నిర్వహించారు. భారీ కేక్ ను కట్ చేసిన అనంతరం జరిగిన సభలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యఅన్నారు. తన పుట్టినరోజును సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ఉదయం జేకే



కాలనీలోని హరిహర క్షేత్రంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించానని తెలిపారు. నియోజకవర్గం నలుమూలల నుండి తనపై అభిమానంతో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అయిత కాంప్లెక్స్ వేదికపై తనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభిమానుల ఆధ్వర్యంలో వెయ్యి మందికి పైగా అన్నదానం, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ, పట్టణంలోని పేద మహిళలకు చీరల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. వేడుకల్లో భాగంగా బుల్లితెర ప్రముఖ కళాకారులు జబర్దస్త్ ఫేమ్ వినోద్, నవీన్, రాజు టీం తమదైన హాస్య స్కిట్స్ తో, స్థానిక యాసలో పంచ్ డైలాగులతో కార్యకర్తలను కడుపుబ్బా నవ్వించడం సంతోషంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజుల్లోనే పేదలకు రెండు లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేశామని, రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీతో పాటు రైతు బీమా, రైతు భరోసా పథకాలను అమలు చేసి ఆదుకున్నామని చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో లక్ష రూపాయల రుణమాఫీని కూడా రెండు విడతలుగా యాభై వేల చొప్పున ఇచ్చి రైతులను మోసం చేశారని విమర్శించారు. ఇటీవల అసెంబ్లీ గేట్ వద్ద దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ఎమ్మెల్యే కనకయ్య అన్నారు. స్పీకర్ ను ఉద్దేశించి 'ఎవడ్రా స్పీకర్' అంటూ ఏకవచనంతో సంబోధించడం సరైన పద్ధతి కాదని, స్పీకర్ పదవి ఏ ఒక్క పార్టీకి చెందినది కాదని, అది శాసనసభ గౌరవానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక అని అన్నారు. దళిత బిడ్డ స్పీకర్ స్థానంలో ఉండటాన్ని జీర్ణించుకోలేకనే బీఆర్ఎస్ నేతలు ఇలా మాట్లాడుతున్నారని, స్పీకర్ ను అవమానించడం అంటే యావత్ దళిత సమాజాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాల్సి ఉండగా అసెంబ్లీ ముందు బట్టలు విప్పి డ్రామాలు చేయడం సరికాదని హితవు పలికారు. తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని, ఆనాడు పార్లమెంట్ లో పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి వంటి నాయకులు తెలంగాణ కోసం గట్టిగా పోరాడారని గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త గడపగడపకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, డానియల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, మండల పార్టీ అధ్యక్షుడు మండల రాము, పట్టణ అధ్యక్షుడు బోళ్ళ సూర్యం, కో ఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిగళ్ల మాధవ్ వార్డు కౌన్సిలర్లు, వార్డు కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ దగా పాలనపై విరుచుకో పడ్డ బిఆర్ ఎస్ పార్టీ నేతలు.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల ధగా పాలనపై అసెంబ్లీ వేదికగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలపై గల వినిపించడానికి కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో కూడిన నల్ల టీ-షర్టు ధరించి అసెంబ్లీలో పాల్గొనడానికి వస్తున్న బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలపై దాడిని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ తీరును మాజీ మహిళా మంత్రులు మహిళా ఎమ్మెల్యేలు అయినా సబితా ఇంద్రారెడ్డి పై సునీత లక్ష్మారెడ్డి పై జరిగిన భౌతిక దాడిని నిరసిస్తూ మంగళవారం ఇల్లందు పట్టణంలోని జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద భారత రాష్ట్ర సమితి మహిళా విభాగ నాయకురాళ్లతో కలిసి ఇల్లందు మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జ్ బానోత్ హరిప్రియ నాయక్, బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు హరిప్రియ నాయక్,బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్, మహిళా విభాగ నాయకురాళ్లు పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తున్నదని తమ ప్రభుత్వం పూర్తిగా మహిళలను గౌరవించుకుంటున్న ప్రభుత్వమని చెప్పిన రేవంత్ రెడ్డి నిన్న ఉదయం అసెంబ్లీ గేటు వద్ద మహిళా ప్రజా ప్రతినిధుల పట్ల ప్రవర్తించిన తీరు చూస్తే మహిళలకు ఇచ్చే గౌరవం ఏమిటో అర్థం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలతో రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధుల పట్ల



ప్రవర్తించిన పోలీసుల వ్యవహార తీరుపై కనీసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించకపోవడం మహిళలను కించపరచడమేనన్నారు. అసెంబ్లీ సభను కౌరవ సభగా మార్చి దుశ్శాసన సర్వానికి తెరలేపిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న మహిళలలే బుద్ధి చెప్పి తీరుతారని,నిన్న అసెంబ్లీ ఆవరణలో మాజీ మంత్రివర్యులు సబిత ఇంద్రా రెడ్డి గారి జుట్టు పట్టుకొని మెడలను పిసికి మగ పోలీసులు నెట్టేయడాన్ని ప్రజలంతా గమనించారని తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఒక బ్లాక్ డే గా నిలిచిపోయిన రోజు నిన్నటి రోజు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో మాజీ మంత్రి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని చీర పట్టి లాగడం చూస్తుంటే రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేదని,ప్రజాప్రతినిధుల పరిస్థితి ఈ విధంగా ఉంటే రాష్ట్రంలో సామాన్య మహిళల పరిస్థితి ఏమిటి అని దుయబట్టారు. నాటి తమిళనాడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగ చెలరేగిన దివంగత ముఖ్యమంత్రి జయలలిత కి నిండు అసెంబ్లీ సభలో చీరలాగి అవమానించిన తర్వాత అప్పటి ఆనాటి ప్రభుత్వం మట్టి కొట్టుకొని పోవడమే కాకుండా కాలక్రమేన అంతరించిపోయిందని, నేడు అధికార గర్వంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు పై ఎమ్మెల్సీలపై దాడులకు పాల్పడేందుకే ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించడం చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యంలో రాజ్యాంగానికి రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన వారికి విలువ లేదని కనీసం గౌరవం లేదని అన్నారు. నిరంకుశ ధోరణితో కుట్రపూరిత రాజకీయాలను చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజులే ప్రజలే అందులో ముఖ్యంగా మహిళలే కచ్చితంగా బుద్ధి చెప్పి తీరుతారని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు, మహిళా విభాగనాయకురాళ్లు,మాజీ ప్రజాప్రతినిధులు,కీలక నేతలు, కార్యకర్తలు,యువజన విభాగం అనుబంధ విభాగం,సోషల్ మీడియా విభాగం,మరియు అభిమానులు పాల్గొన్నారు.

# సమస్యలకు కేరాఫ్ అడ్రస్ ఆ ఆశ్రమ పాఠశాల



**అక్షర కలం/ సింగరేణి:**

ఆ గిరిజన ఆశ్రమ పాఠశాల పరిసరాలు పిచ్చి చెట్లు,చెత్తాచెదారం, పశువులకు,పందులకు నెలవు దోమలకు అడ్డ, ప్రభుత్వ ,ఆశ్రమ పాఠశాల అధికారుల పర్యవేక్షణ కరువు,మెనూ అమలు జరగదు,టెండర్లు పాడుకున్నవారు రోజు సరుకులు సరఫరా చేయరు,లో వోల్టేజ్ విద్యుత్ సమస్య మరియు నాలుగు నెలలైనా యూనిఫాం అందదు, పాఠ్యపుస్తకాలు సరిపోను రావు ఈ సమస్యలతో కేరాఫ్ అడ్రస్ గా మారిన రేలకాయ పల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల దుస్థితి కథ ఇది. సమస్యల సర్వేలో భాగంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ణ్ఖీ×) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలను సందర్శించగా కనబడిన దృశ్యాలు ఇవి. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు పూర్తయితున్న ఇంతవరకు యూనిఫామ్ అందక పోవడం, ఎనిమిదో తరగతి విద్యార్థులకు సోషల్ బుక్ రాకపోవడం, కరెంటు లో వోల్టేజీ కారణంగా ఫ్యాన్లు లైట్లు కాలిపోవడం, మరుగుదొడ్ల అపరిశుభ్రత ఆశ్రమ పాఠశాల లో ఉన్నప్పటికీ హాస్టల్ వార్డెన్ మరియు హెచ్ఎం ఒకరే కావడం పర్యవేక్షణ లేని కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వము అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ణ్ఖీ×) జిల్లా ఉపాధ్యక్షులు మండల కార్యదర్శి ఆధర్ల వినయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాధికారులు ఐటీడీఏ సందర్శించి సమస్యలు పరిష్కరించాలని గిరిజన జనోద్ధరిన మా లక్ష్యమని చెప్పుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పాఠశాలకు వచ్చి నిరూపించుకోవాలని ఆయన హెచ్చరించారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్య మరియు ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు చూసేలా తీర్చిదిద్దుతామని చెప్పిన మాటలు అడవిలో కాసిన వెన్నెల మారుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల విద్యార్థులతో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. సందర్శించిన వారిలో డివైఎఫ్ఐ నాయకులు దిలీప్, అనిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో మౌలిక వసతులు కల్పించాలి

### ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్.




**అక్షర కలం / భద్రాచలం**

జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో విద్యార్థినులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా పాఠశాలలో ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్‌లను తక్షణమే నియమించాలని ఎస్ఎఫ్ఐ భద్రాచలం పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో ఫోర్త్ క్లాస్ సిబ్బంది లేకపోవడంతో పాఠశాల పరిశుభ్రత, నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ నియామకం చేపట్టి పాఠశాలలో విద్యార్థినులకు మెరుగైన వాతావరణం కల్పించాలని కోరారు.అదేవిధంగా విద్యార్థులు వినియోగించే ఆటస్థలాన్ని పూర్తిగా శుభ్రం చేయించి, ఆటలకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల పరిసరాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉందని, విద్యార్థినులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి కోతుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి, శ్రీహరికా, రాజేశ్వరి, నిహారిక, మౌనిక, సోనియా, నందిని, లిఖిత, పాల్గొన్నారు.

# సింగరేణి మండలానికి సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఇవ్వాలి

**అక్షర కలం/ కారేపల్లి:**

స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయిన, అటు ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాలు ఏర్పడి దశాబ్దాలు దాటుతున్న ఏజెన్సీ మండలంలో ఉన్న సింగరేణి మండలానికి ప్రభుత్వం నిర్మించామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రాజెక్టుల ద్వారా చుక్క నీరు రాలేదని సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు త్రాగునీరు ఇవ్వాలని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ బచ్చల నంద 15వ వర్ధంతి సభ పాటిమీద గుంపు శాఖ కార్యదర్శి సురభాకసర్వయ్య




అధ్యక్షతన పాటిమీద గుంపులో జరగగా వ్యవసాయమే ప్రధాన వృత్తిగా జీవిస్తున్న గిరిజన గిరిజనేతర పోడు వ్యవసాయ పేదలకు వర్షపు నీరు ఆ నీటితో నిండే చెరువులు,కుంటలు,బోర్లు, బావులు మినహా శాశ్వతమైన నీటి వనరులు లేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి మండలం పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నాయని విమర్శించారు. సింగరేణి మండలానికి సంబంధించిన మధ్యతరగతి పేద రైతుల భూములను సీతారామ ప్రాజెక్టు కాలువలకు ఇస్తున్నప్పటికీ 2013 భూ నిర్వాసితులు చట్టాన్ని అమలుపరిచే పద్ధతిలో లేవని ఆ కాలువ ద్వారా చుక్క నీరు కూడా సింగరేణి మండల భూములకు రావని గుట్టని దాటించకుండా ఈ కాలవుల గుండా నీరు ఎలా వెళ్తుందో ఎక్కడికి వెళ్తుందో ఈ ప్రాంత భూములకు నీళ్లు ఇవ్వకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
శ్రీ జోగులాంబ అమ్మవారి
మహబూబ్‌నగర్ - వనపర్తి - నారాయణపేట
నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై డీఈఓ క్షేత్రస్థాయి పరిశీలన

గద్వాల్ టౌన్, అక్షరకలం:

జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖాధికారి కె. విజయలక్ష్మి మంగళవారం ధరూర్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యా ప్రమాణాలు, విద్యార్థుల అభ్యసన స్థాయి, ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞాన బోధన, ఉపాధ్యాయుల బోధనా విధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం, పరిశుభ్రత తదితర అంశాలను సమీక్షించారు. మొదట పర్చర్ల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డీఈఓ విద్యార్థుల హాజరును పరిశీలించారు. మొత్తం 120 మంది విద్యార్థులకు 105 మంది హాజరైనట్లు, హాజరు శాతం సుమారు 87 శాతంగా ఉన్నట్లు గుర్తించారు. ముగ్గురు ఉపాధ్యాయులు ముగ్గురూ విధులకు హాజరైనట్లు నమోదు చేశారు. అనంతరం ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞాన బోధన, విద్యార్థుల అభ్యసన స్థాయి, బోధనలో బోధనా సహాయక సామగ్రి వినియోగం తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని, నిర్ణయించిన ఆహార పట్టిక ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతున్న తీరును పరిశీలించారు. అలాగే కూరగాయల తోట, బాలురు-బాలికల మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల క్రమశిక్షణ తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, విద్యార్థులకు అనుకూలంగా ఉంచాలని సూచించారు. అనంతరం చిన్నపాడు ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన డీఈఓ 3, 4, 5 తరగతుల విద్యార్థుల ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞాన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాన్ని, పాఠ్యాంశాలపై అవగాహనను తెలుసుకున్నారు. ఈ



పాఠశాలలో మొత్తం 115 మంది విద్యార్థులకు 101 మంది హాజరైనట్లు గుర్తించారు. ముగ్గురు ఉపాధ్యాయుల్లో ఇద్దరు హాజరుకాగా, ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయ అర్హత పరీక్ష విధుల్లో ఉన్నట్లు నమోదు చేశారు. విద్యార్థులు నిర్దేశించిన అభ్యసన ఫలితాలను సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని డీఈఓ సూచించారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధనా పద్ధతులను అనుసరించాలని, వారి అభ్యసన స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పాఠశాలల్లో కూరగాయల తోటల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు, పరిశుభ్రత, మౌలిక వసతుల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞాన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించడమే విద్యాశాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా విద్యాశాఖాధికారి కె. విజయలక్ష్మి పేర్కొన్నారు.

## ప్రభుత్వ స్థలం కబ్జా



గద్వాల్ టౌన్ అక్షరకలం:

జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల పరిధిలోని బొంకూరు గ్రామంలో ప్రభుత్వ స్థలంను ఓ వ్యక్తి కబ్జా చేశాడని మంగళవారం గ్రామస్తులు అంత కలిసి బొంకూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ కి వినతిపత్రం అందజేశారు...గతంలో ప్రభుత్వం ప్లాట్లు పంచగా ప్లాట్ ను తీసుకున్న వ్యక్తి తన ప్లాటును ఇంకొకరికి అమ్ముకొని అనంతరం మిగిలిన ప్లాట్లు కబ్జా చేశాడని గ్రామస్తులు పంచాయతీ సెక్రెటరీ కి మొరపెట్టుకున్నారు వెంటనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

రాజీ మార్గమే.. రాజమార్గం: ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల టౌన్ అక్షరకలం:



సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు సూచించారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను ఇరువర్గాల పరస్పర అంగీకారంతో సత్వరంగా పరిష్కరించుకోవచ్చన్నారు. క్రిమినల్ కంపౌండబుల్, సివిల్, ఆస్తి విభజన, కుటుంబ, వైవాహిక, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ తదితర కేసుల్లో రాజీకి అవకాశం ఉంటుందని తెలిపారు. రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలకు కౌన్సెలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా పోలీసులు కృషి చేయాలని ఎస్పీ సూచించారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు ఆగస్టిన్‌కు ఘన సన్మానం

గద్వాల టౌన్ అక్షరకలం:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న తప్పెట్లమోర్సు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు పి. ఆగస్టిన్‌ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టిన్ అందిస్తున్న విద్యా సేవలను అభినందించారు. మేడికొండ, చింతలకుంట, తప్పెట్లమోర్సు పాఠశాలల్లో ఆయన మార్గదర్శకత్వంలో విద్యార్థులు రూపొందించిన వినూత్న ఆవిష్కరణలు జాతీయ స్థాయిలో ప్రదర్శింపబడి జోగులాంబ గద్వాల జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం ప్రశంసనీయమన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ, వారిలో



సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనా విధానం, ఆవిష్కరణాత్మక దృక్పథాన్ని పెంపొందించేందుకు ఆగస్టిన్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులకు జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించడంలో ఆయన చేస్తున్న సేవలు మరింత మంది ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ఆగస్టిన్‌కు దక్కడం ఆయన వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాకుండా విద్యార్థుల కృషికి, సహ ఉపాధ్యాయుల సహకారానికి, జోగులాంబ గద్వాల జిల్లా విద్యా ప్రస్థానానికి లభించిన గౌరవంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యారంగ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆగస్టిన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రాజనందం, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షారత్న అవార్డు గ్రహీత కృష్ణ కుమార్‌కు ఎమ్మెల్యే సన్మానం



గద్వాల్ టౌన్ అక్షరకలం:

జాతీయస్థాయి ప్రతిష్టాత్మక శిక్షారత్న ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న గద్వాల పీఎం శ్రీ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు, స్కౌట్ మాస్టర్ శ్రీ కృష్ణ కుమార్ పటికేను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. గురువారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువా కప్పి అభినందనలు తెలిపారు. విద్యారంగంలో 16 సంవత్సరాలుగా ఆయన చేస్తున్న సేవలను గుర్తించి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కన్వ శాంతివనంలోని నూ=× సంస్థ ఆధ్వర్యంలో ఈ అవార్డును అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగులు యాదవ్, మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, గంగాధర్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జమ్ములమ్మ దేవాలయంలో ఘనంగా అన్నదానం

డీకే అరుణ, డీకే స్నిగ్ధారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ

గద్వాల టౌన్ అక్షరకలం:

నడిగడ్డ భక్తుల ఇలవేల్పుగా కొలువైన జమ్మిచేడు శ్రీ జమ్ములమ్మ--పరశురామస్వామి దేవాలయంలో మంగళవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ భరత సింహారెడ్డి, బీజేపీ జిల్లా యువ నాయకురాలు డీకే స్నిగ్ధారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. శ్రీ జమ్ములమ్మ--జమదగ్ని కళ్యాణోత్సవం సందర్భంగా దేవాలయానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని అందించి సేవలు అందించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా కార్యక్రమ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, సీనియర్ నాయకులు మిర్జాపురం రామచంద్రరెడ్డి, వీరబాబు, మాజీ కౌన్సిలర్ త్యాగరాజు, మిర్జాపురం వెంకటేశ్వరరెడ్డి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్‌రెడ్డి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జమ్ములమ్మ అమ్మవారి కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా అమ్మవారి సేవలో భాగస్వాములయ్యామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ముందుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తూ సేవలందించారు. తిరుపతిరెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయకుడి లోగో ఆవిష్కరణ

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ

గద్వాల టౌన్ అక్షరకలం:

వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని గద్వాల పట్టణంలోని 28వ వార్డు శేరల్లి వీధిలో కౌన్సిలర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వినాయక చవితి వేడుకలకు సంబంధించిన దీఖవీ= టీం జూ+ వినాయకుడి లోగోను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు, నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన వివరాలను నిర్వాహకులు ఎమ్మెల్యేకు



వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు ముందుగానే చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. భక్తుల సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ప్రజలు, యువత ఉత్సవాల్లో క్రమశిక్షణ పాటిస్తూ అందరూ కలిసి సోదరభావంతో వేడుకలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ తుమ్మల నర్సింహులు యాదవ్, నరహరి గౌడ్, నరహరి శ్రీనివాసులు, నాయకులు కురుమన్న, వెంకటేశ్వర్‌రెడ్డి, మాల శ్రీనివాసులు, నరసింహులు, కిరణ్, చిరు, నారాయణరెడ్డి, జర్నలిస్టు లోకేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి.

ఎలక్ట్రికల్ వాహనాల కొనుగోలుతో పర్యావరణ పరిరక్షణకు కృషి.

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

జోగుళాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున స్త్రీ నిధి రుణాలను ఇస్తున్నందున అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ప్ సహకారంతో స్త్రీ నిధి రుణాలు రూ.3 లక్షలు మంజూరు కావడంతో ఇద్దరూ లబ్ధిదారులు ఎలక్ట్రికల్ ఆటోలను కొనుగోలు చేయగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఐడిఓసి ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తుందన్నారు. గట్టు మండలం వంటి రవాణా సౌకర్యాలు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మహిళా సంఘాల సభ్యులకు పెద్ద సంఖ్యలో ఇలాంటి ఆటోలను ఇప్పించడం వలన వారికి లాభసాటిగా ఉండడమే కాక పర్యావరణ పరిరక్షణకు కూడా కృషి చేసినట్లు అవుతుందన్నారు. ఆటోల మైలేజీ, సర్వీసింగ్ సదుపాయాలు, తదితర అంశాలపై కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టరు డిఆర్డిఓతో కలిసి కాసేపు ఆటోలో ఎక్కి స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ముషాహిదా బేగం, డిపిఎం సలోమి, శ్రీనిధి రీజనల్ మేనేజర్ సందీప్, ఏపీఎంలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేపై జరిగిన దాడికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి.

జోగుళాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని నిన్న తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల మరియు మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు ప్రవర్తనను మరియు ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ.... బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు గారి ఆధ్వర్యంలో వైయస్సార్ చౌక్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు పార్టీ శ్రేణులు మహిళలతో కలిసి,భారీ ర్యాలీ నిర్వహించి, రోడ్డుపై బైటాయించి,పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భగా మాట్లాడుతూతెలంగాణ అసెంబ్లీ సాక్షిగా నిన్న బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,సబితా ఇంద్రా రెడ్డిలపై జరిగిన వ్యవహారం తీవ్రంగా ఖండించదగినది అని అన్నారు. ప్రజల తరఫున,తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేయడం తప్పా? హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉలిక్కిపడటం దారుణం అని మండిపడ్డారు...ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతిపక్ష పార్టీగా ప్రశ్నించడం మా బాధ్యత అని తెలిపారు. ప్రజా సమస్యలపై గొంతెత్తినందుకు మహిళా ఎమ్మెల్యేల పట్ల ఇలాంటి వ్యవహారం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని వెల్లడించారు. సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రా రెడ్డి నల్లచీర ధరించి నిరసన తెలియజేస్తే ప్రభుత్వానికి ఎందుకు అభ్యంతరం? ఒక మహిళా ఎమ్మెల్యే చీరను పట్టుకుని లాగడం, ఒకరి గొంతు పట్టుకొని అడ్డుకోవడం ఏ విధమైన సంస్కారం? మహిళలను గౌరవించాలని చెప్పే ప్రభుత్వమే ఇలా వ్యవహరించడం సభ్య సమాజం తలదించుకునే విషయమని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా మహిళా ఎమ్మెల్యేల పట్ల ఇలాంటి ఘటనలు జరగలేదని చెప్పుకునే స్థితి నుంచి, తెలంగాణలో ఈ రోజు పరిస్థితి ఇంత దారుణంగా మారడం బాధాకరం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును, నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం గౌరవించాలని సూచించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష గొంతును అణచివేయడం మానుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యేపై జరిగిన ఈ వ్యవహారానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల గొంతుకను అణచలేరు, ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.

అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేపై జరిగిన దాడికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బాసు శ్యామల,పద్మ వెంకటేశ్వర రెడ్డి,నాగర్ దొడ్డి వెంకట్రాములు,కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్,కమ్మరి సునీత రాము,లత రామకృష్ణ,చిత్తరి మంజుల రాణి కిరణ్,చంటన్న, టిఎన్ఆర్ జగదీష్,గువ్వల గోపాల్,నరసింహులు,దుబన్న,మోహన్ యాదవ్,సర్పంచులు సాకి డేవిడ్, సత్యాన్న,జి.రాఘవేంద్ర రెడ్డి,కోటేష్, శ్రీనివాస్ గౌడ్,మోనేష్ మారోజు,పటేల్ జనార్దన్ రెడ్డి, ఉప సర్పంచు బాసు గోపాల్,వెంకటేష్ నాయుడు, లక్ష్మీకాంత్ రెడ్డి,సి.కె.రంగన్న,రాజారెడ్డి, బీచుపల్లి,గంజిపేట రాజు,చక్రిధర్ రెడ్డి,జాంపల్లి భరత్ సింహారెడ్డి,అల్లపాడు ప్రతాప్,సోమశేఖర్ రెడ్డి, బోయలగూడెం నాయుడు,రాజశేఖర్,శ్రీరాములు,ముని,నాగరాజు,శివ,రాముడు,నరసింహులు,శ్రీను,యు.తిరుమలేష్,నాగరాజు,మాలిక్,రాము,సిద్ధు,తిమ్మన్న,వెంకటేష్,రవి, మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# చిరుతిండి... ప్రాణాలను తీస్తుంది!




## నాలుకకు రుచి.. ఆరోగ్యానికి ముప్పు, మారుతున్న ఆహారపు అలవాట్లపై అప్రమత్తం కావాల్సిందే

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 08:**

ఒకప్పుడు ఆకలి వేస్తే ఇంట్లో వండిన భోజనం తినేవారు. మధ్యలో ఆకలి అయితే పండ్లు, పల్లీలు, మొలకలు వంటి సహజ ఆహారాన్ని తీసుకునేవారు. కానీ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయి. ఉదయం టిఫిన్ చేసినా.. మధ్యాహ్నం భోజనం చేసినా.. సాయంత్రం టీతో పాటు సమోసా, బజ్జీ, పకోడీ, చిప్స్, బిస్కెట్లు.. దాహానికి కూల్‌డ్రింక్స్.. ఇలా చిరుతిళ్లు మన నిత్య జీవితంలో భాగమైపోయాయి. నాలుకకు కమ్మగా, కళ్లకు ఆకర్షణీయంగా కనిపించే ఈ ఆహార పదార్థాలు క్రమంగా మన ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయి. క్షణికమైన రుచి కోసం దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసం? అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

### రుచి కోసం ఆరోగ్యాన్ని తాకట్టు

చాలా చిరుతిళ్లలో ఉప్పు, చక్కెర, కొవ్వు అధికంగా ఉండే అవకాశం ఉంది. తరచుగా ఇటువంటి ఆహారాన్ని తీసుకోవడం వల్ల అధిక బరువు, రక్తపోటు, రక్తంలో చక్కెర పెరగడం వంటి జీవనశైలి సమస్యల ముప్పు పెరగవచ్చు. ముఖ్యంగా శారీరక శ్రమ తగ్గిపోయిన నేటి కాలంలో అధిక కేలరీల ఆహారం మరింత సమస్యగా మారుతోంది. రోడ్డు పక్కన లభించే వేయించిన పదార్థాల్లో ఉపయోగించే నూనె నాణ్యత, దానిని పదేపదే వేడి చేస్తున్నారా లేదా, ఆహారం తయారు చేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉందా వంటి అంశాలను కూడా ప్రజలు గమనించాలి.

### పిల్లల చేతుల్లో ప్యాకెట్ ఫుడ్

పిల్లల విషయంలో పరిస్థితి మరింత ఆందోళనకరం. చిప్స్, చాక్లెట్లు, బిస్కెట్లు, తీపి పానీయాలు, ఫాస్ట్‌ఫుడ్ వంటి వాటికి చిన్నారులు త్వరగా ఆకర్షితులవుతున్నారు. రంగురంగుల ప్యాకెట్లు, ఆకట్టుకునే ప్రకటనలు వారి ఆహారపు ఎంపికలను ప్రభావితం చేస్తున్నాయి. పిల్లలు అడిగిన ప్రతిసారీ చిరుతిండి కొనివ్వడం ప్రేమకు గుర్తు కాదు. చిన్నతనం నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు నేర్పడమే తల్లిదండ్రుల అసలైన బాధ్యత.

ఆకలి లేకున్నా తినే అలవాటు

టైమ్‌పాస్ కోసం ఏదైనా తినాలి అనే అలవాటు కూడా ప్రమాదకరమే. ఆకలి లేకున్నా టీవీ చూస్తూ, మొబైల్ చూస్తూ, స్నేహితులతో మాట్లాడుకుంటూ తినడం వల్ల మనం ఎంత ఆహారం తీసుకుంటున్నామో కూడా తెలియని పరిస్థితి ఏర్పడుతుంది.

అందుకే ఆకలి ఉన్నప్పుడే తినడం.. ఎంత తింటున్నామో గమనించడం.. నెమ్మదిగా తినడం వంటి సాధారణ అలవాట్లను పెంపొందించుకోవాలి.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చిరుతిళ్లను పూర్తిగా మానేయడం అందరికీ సాధ్యం కాకపోవచ్చు. కానీ వాటి వినియోగాన్ని గణనీయంగా తగ్గించడం మాత్రం ప్రతి ఒక్కరి చేతుల్లో ఉంది. ప్యాకెట్ ఫుడ్ కొనుగోలు చేసే ముందు దానిపై ఉన్న పోషక విలువలు,




చక్కెర, ఉప్పు, కొవ్వు, తయారీ తేదీ, గడువు తేదీ వంటి వివరాలను పరిశీలించాలి. ప్యాకెట్ దెబ్బతిన్నా, గడువు ముగిసినా కొనకూడదు. రోడ్డు పక్కన ఆహారం తీసుకునేటప్పుడు పరిశుభ్రత, ఆహారాన్ని కప్పి ఉంచుతున్నారా, వంట ప్రదేశం శుభ్రంగా ఉందా, నీరు పరిశుభ్రమైనదా వంటి విషయాలను గమనించాలి.

కూల్‌డ్రింక్స్‌కు బదులు నీరు

దాహం తీర్చుకోవడానికి అధిక చక్కెర కలిగిన పానీయాలను తరచుగా తీసుకోవడం కంటే సాధారణ నీటికి ప్రాధాన్యం ఇవ్వాలి. పిల్లలకు కూడా కూల్‌డ్రింక్స్, అధిక చక్కెర పానీయాల స్థానంలో ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను అలవాటు చేయాలి.

### ఇంటివంటకు ప్రాధాన్యం

పండ్లు, కూరగాయలు, పప్పులు, ధాన్యాలు, మొలకలు, పల్లీలు, గింజలు వంటి పోషక పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇంట్లో తయారుచేసిన ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా అనవసరమైన చిరుతిళ్ల వినియోగాన్ని తగ్గించవచ్చు.

వ్యాపారుల బాధ్యత కూడా ఉంది

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత వినియోగదారులపైనే కాదు. ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయించే వ్యాపారులు కూడా పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి. నాసిరకం పదార్థాలు, కలుషిత నీరు, పాత నూనె వంటి వాటిని ఉపయోగించకుండా జాగ్రత్త వహించాలి. అధికారులు కూడా ఆహార విక్రయ కేంద్రాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలి.

ప్రజలకు స్పష్టమైన సూచనలు

చిరుతిళ్లను రోజువారీ అలవాటుగా మార్చుకోవద్దు.

వేయించిన పదార్థాల వినియోగాన్ని తగ్గించండి.

ప్యాకెట్ ఫుడ్ కొనేముందు లేబుల్ తప్పనిసరిగా చదవండి.

గడువు ముగిసిన లేదా ప్యాకెట్ దెబ్బతిన్న ఆహారాన్ని కొనవద్దు.

పదేపదే వేడి చేసిన నూనెలో తయారైన పదార్థాలను వీలైనంత వరకు నివారించండి.

కూల్‌డ్రింక్స్, అధిక చక్కెర పానీయాలను తగ్గించండి.

పిల్లలకు చిన్న వయసు నుంచే ఆరోగ్యకరమైన ఆహారాన్ని అలవాటు చేయండి.

ఆకలి లేకపోయినా టైమ్‌పాస్ కోసం తినే అలవాటును మానుకోండి.

ఇంట్లో తయారుచేసిన పోషకాహారానికి ప్రాధాన్యం ఇవ్వండి.

ఆహారం విషయంలో నాణ్యత, పరిశుభ్రతపై రాజీ పడవద్దు.



మార్పు మన ఇంటి నుంచే మొదలు కావాలి

ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెద్ద పెద్ద నిర్ణయాలు అవసరం లేదు. ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో చిన్న చిన్న మార్పులు చేస్తే చాలు. పిల్లల చేతిలో చిప్స్ ప్యాకెట్ పెట్టడం కన్నా పండు ఇవ్వడం.. కూల్‌డ్రింక్ కొనివ్వడం కన్నా నీటిని అలవాటు చేయడం.. బయట చిరుతిండి కొనడం కన్నా ఇంట్లో ఆరోగ్యకరమైన అల్పాహారం తయారు చేయడం వంటి చిన్న మార్పులే భవిష్యత్తులో పెద్ద ప్రయోజనాలను అందిస్తాయి. నేడు ఆరోగ్యం కోసం తీసుకునే ఒక చిన్న జాగ్రత్త.. రేపటి ఆసుపత్రి ఖర్చును, అనారోగ్యాన్ని తప్పించవచ్చు.

ప్రజా జాగృతి సమితి రాష్ట్ర అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతే

## తాతా మధు దిష్టిబొమ్మ దహనం



**జమ్మికుంట, సెప్టెంబర్08 ( అక్షర కలం ):**

శాసనసభ దళిత స్పీకర్‌ను అవమానకరంగా దూషించారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకుడు తాతా మధుపై కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పోషాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జక్కే కిరణ్ గౌడ్, అంబాల రజినీకాంత్, జక్కే చంద్రమౌళి, గొడిశాల రఘుపతి, వాసాల సుధీర్, దాసరి రామకృష్ణ, పైడిపెల్లి కుమార్, పైడిపల్లి వెంకటేష్, ఎండీ జీలాని తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**?వీణవంక, సెప్టెంబర్ 8 ( అక్షర కలం ):**

వీణవంక మండలంలో బీఆర్ఎస్ నాయకులను మంగళవారం తెల్లవారుజామున పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ?సోమవారం జరిగిన బిఆర్ఎస్ నాయకుల అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టును ఖండిస్తూ మంగళవారం మండల వ్యాప్తంగా ధర్నాలు చేపడతారనే సమాచారంతో పోలీసులు ఈ ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిరసన తెలిపేందుకు సిద్ధమైన బిఆర్ఎస్ శ్రేణులను ముందస్తు అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి స్పష్టమైన నిదర్శనమని అన్నారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు...

## ఘనంగా జాతీయ అక్షరాస్యత దినోత్సవం



రాయికల్ సెప్టెంబర్ 8(అక్షర కలం): జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయికల్ ఆధ్వర్యంలో ఇటిక్యాల గ్రామంలోని వడ్డెర కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి తాను అనుకున్న లక్ష్యాలను చేరాలంటే విద్య తప్పనిసరి అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ కనపర్తి శ్రీనివాస్ ,ట్రెజరర్ సుధవేని మురళి గౌడ్, కొమ్ముల ఆదిరెడ్డి, అంజిరెడ్డి, దాసరి గంగాధర్,ఆడేపు రామ్ ప్రసాద్, సామల సత్యనారాయణ వేణు సర్పంచ్ నీ రీ టి శ్రీనివాస్ వార్డు సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రాయికల్ బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**రాయికల్ సెప్టెంబర్ 8(అక్షర కలం):**




కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే లను ఎంఎల్సీలను అక్రమంగా అసెంబ్లీ కి రానియ్యకుండా పోలీసులను పెట్టి అక్రమంగా అడ్డుకున్న నేపథ్యం లో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునియ్యగ రాయికల్ పోలీసులు బీఆర్ఎస్ మండల మరియు పట్టణ నాయకులను మంగళవారం ముందస్తుగా అరెస్టు చేశారు. వీరిలో అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్ , మండల మరియు పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి నాయకులు కొయ్యాడి మహిపాల్ రెడ్డి, జకిలే టి హరీష్ రావు, మహేష్ గౌడ్ లు న్నారు.

## మరికల్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, సెప్టెంబర్, 08:**

మరికల్ తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిధిలో కొనసాగుతున్న కార్యకలాపాలపై తహసిల్దార్ రామ్‌కోటిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ భారతి కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించిన ఇతర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

కొత్తగా నిర్మించిన సమీకృత మండల కార్యాలయ భవనం పరిసరాల్లో, ముఖ్యంగా ప్రహరీ చుట్టూ అపరిశుభ్రత నెలకొని ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యాలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు మండలంలో చేపడుతున్న వీ.ఓ. భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని ఎంపీడీఓ పృథ్వీరాజ్‌కు కలెక్టర్ సూచించారు. నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, నిర్దేశిత సమయంలో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా జాబితాలో మిస్ కావొద్దు

### నోటీసుల జారీ, ధృవీకరణ, డాక్యుమెంట్ల అప్‌లోడ్ ప్రక్రియను వేగవంతం చేయాలి.

### జిల్లా కలెక్టర్ ప్రియాంక.

**అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, సెప్టెంబర్, 08:**

ఓటరు జాబితా పరిశీలన ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా జాబితాలో మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం ధన్వాడ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా పరిశీలన ప్రక్రియపై సంబంధిత ఎన్నికల అధికారులు, ఏ ఈ ఆర్ వో లు, బీ ఎల్ వో లతో జిల్లా కలెక్టర్.. క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ ఎన్ని నోటీసులు జారీ చేస్తున్నారు, ఎంతమంది నుంచి అవసరమైన డాక్యుమెంట్లు స్వీకరిస్తున్నారు, ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి అనే వివరాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నోటీసు జారీ చేసిన వెంటనే సంబంధిత ప్రక్రియను పూర్తి చేసి, వివరాలను యాప్‌లో ఎలాంటి జాప్యం లేకుండా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అభ్యర్థి తప్పనిసరిగా కార్యాలయానికి రావాల్సిన అవసరం లేని సందర్భాల్లో నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలోనే ధృవీకరణ ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. అవసరమైన ఫోటోలు, ధృవీకరణ వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఏ ఈ ఆర్ వో కు కేటాయించిన పోలింగ్ స్టేషన్ల సంఖ్య, వాటి పరిధిలో ఉన్న పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి ఫాలోఅప్‌ను వేగవంతం చేయాలని ఆదేశించారు. బీ ఎల్ వో డిక్లరేషన్, ధృవీకరణ ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నదా లేదా పరిశీలించాలని, నిబంధనల ప్రకారం అవసరమైన చోట అభ్యర్థి/ఓటరుతో పాటు సంబంధిత ఇన్‌చార్జి, బీ ఎల్ వో కలిసి గ్రూప్ ఫోటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారా అని తనిఖీ చేయాలని సూచించారు. అవసరమైన 11 రకాల డాక్యుమెంట్లలో నిబంధనలకు అనుగుణంగా ఏదైనా ఒక చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్ సమర్పించినా, దానిని పరిశీలించి తదుపరి ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా అన్ మ్యాప్డ్ ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా పరిశీలించాలని, మ్యాపింగ్ ఎందుకు పూర్తి కాలేదో కారణాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అన్ మ్యాప్డ్ కేసులతో పాటు ఇతర



రకాల నోటీసులు, పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను కూడా స్పష్టంగా గుర్తించి, వాటిపై నిర్దిష్ట కార్యాచరణ చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా కొంతమంది ఓటర్లను నేరుగా అడిగి వారి ఓటరు వివరాలు సంబంధిత పోలింగ్ స్టేషన్‌కు సక్రమంగా మ్యాపింగ్ అయ్యాయా లేదా జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. ఓటరు జాబితా పరిశీలనలో వేగం, ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ, అర్హత కలిగిన ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు.

## సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి



**కరీంనగర్,సెప్టెంబర్08 ( అక్షర కలం ):**

సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ డిమాండ్ చేశారు.మంగళవారం సుభాష్‌నగర్‌లోని ఎస్సీ బాలికల హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచి నాణ్యమైన ఆహారం, తాగునీరు, మరుగుదొడ్లు, దుప్పట్లు, విద్యుత్ తదితర వసతులు కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన కలెక్టర్

**కరీంనగర్, సెప్టెంబర్08 ( అక్షర కలం ):**

జిల్లాకేంద్రంలో కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును మంగళవారం కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి (రెవెన్యూ).. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం, వీవీ ప్యాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాం వద్ద సీసీ కెమెరాల పనితీరు, సిబ్బంది హాజరు, ఫైర్ సేఫ్టీ తదితర వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల



సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం, వీవీ ప్యాట్ల గోదాం తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని కలెక్టర్.. సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు మదుపు మోహన్ (కాంగ్రెస్), నాంపల్లి శ్రీనివాస్ (బీజేపీ), సయ్యద్ ఇబ్రహీం (ఏఐఎంఐఎం), సిరిసిల్ల అంజయ్య (బీఎస్పీ) తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ - మంచిర్యాల

# అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను ఆపలేరు.. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

**మందమర్రి, సెప్టెంబర్ 08 అక్షర కలం:**

బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ ప్రభుత్వ కీచక పర్వానికి నిరసనగా పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ముందుగా పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం సమీపం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం కోల్ బెల్ట్ రహదారి పై రాస్తారోకో నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులను పట్టణ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, బండారి



సూరిబాబు లు మాట్లాడుతూ, ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుల గొంతులను అరెస్టులతో అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, ప్రజా సమస్యలపై పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులైనా హామీలను అమలు చేయడం లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అరాచక పాలనకు వ్యతిరేకంగా, ప్రజా సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ, విద్యార్థి, యువజన, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలకు ఆన్ లైన్ అనుమతి తప్పనిసరి

**అనుమతి లేకుండా విగ్రహాలు పెట్టవద్దు**

**పట్టణ ఎస్ఐ గోపతి నరేష్**

**మందమర్రి, సెప్టెంబర్ 08 అక్షర కలం:**



వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గణేష్ విగ్రహాల ఏర్పాటు, పండల్ల నిర్వహణకు ఆన్ లైన్ అనుమతి తప్పనిసరని పట్టణ ఎస్ఐ గోపతి నరేష్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణ ప్రజలు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు రాబోయే గణేష్ చతుర్థి పండుగకు విగ్రహాలను ప్రతిష్టించాలనుకునే వారు తప్పనిసరిగా పోలీసు శాఖ నుండి ముందస్తు అనుమతి పొందాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడటంలో భాగంగా ప్రతి ఒక్కరూ పోలీసులు సూచించిన నియమాలను పాటించాలని సూచించారు. వినాయక విగ్రహాల ప్రతిష్ట, మండపాల ఏర్పాటు కోసం ముందుగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఆన్ లైన్ దరఖాస్తును పరిశీలించిన అనంతరం పోలీసు శాఖ ఇచ్చే అధికారిక అనుమతి పత్రాన్ని పొందాలని, అనుమతి పత్రం వచ్చిన తర్వాత మాత్రమే వినాయక మండపాలు, మైక్ సెట్లు, ఇతర ఏర్పాట్లు చేసుకోవాలని వివరించారు. వినాయక విగ్రహాల ప్రతిష్టకు, మండపాల ఏర్పాటుకు ఆన్ లైన్ ద్వారా పోలీసు శాఖ అనుమతి పొందడం తప్పనిసరి, ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి విగ్రహాలను ప్రతిష్టించరాదని స్పష్టం చేశారు. సురక్షితమైన, సంతోషకరమైన వాతావరణంలో వినాయక చతుర్థి ఉత్సవాలను జరుపుకోవడానికి ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

# సింగరేణి క్వార్టర్ స్వాధీనం



**మందమర్రి, సెప్టెంబర్ 08 అక్షర కలం:**

పట్టణ బిఆర్ఎస్ నాయకుడు మద్ది శంకర్ నివాసం ఉంటున్న సింగరేణి క్వార్టర్ ను మంగళవారం సింగరేణి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సింగరేణి ఎస్టేట్ జూనియర్ అధికారి ఆసిఫ్, క్వార్టర్ సెక్షన్ ఇంచార్జ్, సీనియర్ పిఓ ఎం కార్తీక్, ఏరియా యాక్టింగ్ సెక్యూరిటీ అధికారి ప్రదీప్ కుమార్ ల ఆధ్వర్యంలో సింగరేణి ఎస్ అండ్ పీసీ, సివిల్ సిబ్బంది క్వార్టర్ తాళాలు పగులగొట్టి, క్వార్టర్ ను సింగరేణి ఆధీనంలోకి తీసుకున్నారు. క్వార్టర్ లోని సామగ్రిని డ్యూటీ డీసీఎం వాహనంలో ఏరియా ఎస్ అండ్ పిసి కార్యాలయానికి తరలించారు. ఘటన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పట్టణ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే క్వార్టర్ ను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. కాగా క్వార్టర్ స్వాధీనం జరుగుతున్న సమయంలో పట్టణ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎవరూ అక్కడికి రాకపోవడం స్థానికంగా హాట్ టాపిక్ గా మారింది.

# అక్షరాస్యతతోనే సాధికారత

**---- ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు కావాలి.**

**అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, సెప్టెంబర్, 08**

నారాయణపేట:అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా అక్షరాస్యత ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక.అక్షరాస్యత అనేది కేవలం చదవడం, రాయడం మాత్రమే కాదని, అది వ్యక్తి జీవితాన్ని మార్చే శక్తి అని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు.అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన అక్షరాస్యత ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రియాంక ప్రారంభించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ సత్య నారాయణ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... చదువు మనిషికి జ్ఞానం, ఆత్మవిశ్వాసం, స్వావలంబనను అందిస్తుందని తెలిపారు.నారాయణపేట జిల్లాలో అక్షరాస్యత శాతం 49.93 శాతం మాత్రమే ఉందని, పురుషుల అక్షరాస్యత 60.32 శాతం కాగా, మహిళల అక్షరాస్యత 39.72 శాతంగా ఉందని కలెక్టర్ తెలిపారు. మహిళల అక్షరాస్యతలో ఉన్న అంతరాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు.మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాల సహకారంతో మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను గుర్తించి, వారికి చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.గుర్తించిన



అభ్యాసకులందరినీ సెప్టెంబర్లో నిర్వహించనున్న ఎఫ్ ఎల్ ఎన్ ఏ టి / ఎన్ ఐ వో ఎస్ పరీక్షకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు, విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, స్వయం సహాయక సంఘాలు, వాలంటీర్లు, ప్రజలు సమన్వయంతో పనిచేసి అక్షరాస్యత లక్ష్యాలను సాధించాలని సూచించారు."ప్రతి ఒక్కరు చదువుకోవాలి... ప్రతి మహిళ అక్షరాస్యురాలు కావాలి... ప్రతి గ్రామం సంపూర్ణ అక్షరాస్యత వైపు అడుగులు వేయాలి. చదువు ఉంటేనే అభివృద్ధి -- అక్షరాస్యత ఉంటేనే సాధికారత" అని కలెక్టర్ పేర్కొన్నారు.నారాయణపేట జిల్లాను అక్షరాస్యతలో ముందంజలో నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములై సమిష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజు, డీఆర్డీవో వెంకట్రాములు, డీపీ ఆర్ వో రషీద్, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఎం ఈ వో బాలాజీ, ఉల్లాస్ ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ రఘునాథ్, శివకుమార్, ఏ పీ ఎం నారాయణ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కళాకారులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ల అక్రమ నిర్బంధం ప్రజాస్వామ్య విరుద్ధం

**మందమర్రి, సెప్టెంబర్ 08 అక్షర కలం:**

రాష్ట్రంలోని ఉప సర్పంచ్ల హక్కుల కోసం శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఉప సర్పంచ్ల ఫోరం నాయకులను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గిర్నాటి జనార్ధన్ తెలిపారు. ఉప సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ పిలుపు



మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి మండలం నుంచి వెళ్తున్న ఫోరం మండల అధ్యక్షుడు గిర్నాటి జనార్ధన్ తో పాటు మండలం లోని వివిధ గ్రామాల ఉప సర్పంచ్లను రామకృష్ణాపూర్, మందమర్రి పోలీసులు పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ, ఉప సర్పంచ్లు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కుల కోసమే వెళ్తున్నారని తెలిపారు. ఉప సర్పంచ్లకు గౌరవ వేతనం కల్పించాలని, జాయింట్ చెక్ పవర్ ఇవ్వాలని, శిలాఫలకాలపై ఉప సర్పంచ్ల పేర్లు పొందుపరచాలని డిమాండ్ చేశారు. గ్రామ పాలనలో తగిన అధికారాలు కల్పించడం తోపాటు వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉప సర్పంచ్ల న్యాయమైన డిమాండ్ల కోసం వెళ్తున్న వారిని అరెస్ట్ చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలు జరపాలని కోరారు. ఉప సర్పంచ్ల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు దుర్గం శ్రీనివాస్, పోరెడ్డి, మొండి రాజన్న, ఎంబాడి సతీష్, దుర్గం పోశం లు పాల్గొన్నారు.

# జనసేనలోకి భారీగా యువత చేరిక

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 08:**

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ సీనియర్ నాయకులు ఆవుల సాగర్, పిట్టల సుధాకర్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత జనసేన పార్టీలో చేరారు. రాసామల్ల రాజేష్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువత జనసేన పార్టీలో



చేరగా, వారికి పెద్దపల్లి, ఆదిలాబాద్ కో-ఆర్డినేటర్ చుంచు రాజకిరణ్, పెద్దపల్లి కో-ఆర్డినేటర్ మంథని సంపత్ లు పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చుంచు రాజకిరణ్ మాట్లాడుతూ, జనసేన పార్టీ యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మర్రి శ్రవణ్, మర్రి కృష్ణ, కళ్యాణ్, కుమ్మరి సూర్యచంద్ర, వినోద్, వైష్ణవ్ లు కలరు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు నల్లతిగల మహేష్, ఆవునూరి రమేష్, మల్లంపెల్లి విష్ణు, చరణ్ లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు ముందస్తుగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 08:**

జిల్లాలో వానాకాలం 2026-27 సీజన్కు సంబంధించి వరి ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు చర్యలు తీసుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మరావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా



మార్కెటింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, వానాకాలం 2026-27లో జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన గోదాములను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉంచాలని, ధాన్యం కొనుగోళ్ల కొరకు సంబంధిత ఏజెన్సీలతో ముందస్తు సమావేశాలు నిర్వహించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎట్టి పరిస్థితులలోనూ లోతట్టు ప్రాంతాలలో ఏర్పాటు చేయరాదని, ఎత్తైన ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చదునుగా ఉన్న అనుకూల ప్రదేశాలను ఎంపిక చేసి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలకు తరచుగా అడిగే ప్రశ్నలుపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు, కొనుగోలు విధానం తదితర అంశాలపై రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన మౌలిక వసతులు, ఇతర అవసరమైన సదుపాయాలను ముందుగానే సమకూర్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వానాకాలం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యాన్ని త్వరగా అందించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 08:**

రైస్ మిల్లర్లు తమకు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా బియ్యాన్ని త్వరగా అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలం అంకుశాపూర్ గ్రామంలో గల సమతా రైస్ మిల్ ను ఆకస్మికంగా సందర్శించి రైస్ మిల్లు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి సేకరించిన ధాన్యాన్ని సామర్థ్యానికి అనుగుణంగా రైస్ మిల్లులకు కేటాయించడం జరిగిందని, రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని మద్దికల్ గ్రామాన్ని సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ప్రతి రోజు తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, మురుగు కాలువలలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని తెలిపారు. నీటి నిల్వలు లేకుండా శుభ్రపరచాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తి చేయాలని, నిర్దేశిత విస్తీర్ణంలో నిర్మించిన ఇండ్లకు మాత్రమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తి చేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామంలో కొంతమంది రైతులు వరి సాగు చేయడాన్ని గమనించి వారితో మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. పంట సాగుకు బోర్లు, చెరువు అందుబాటులో ఉండడంతో వరి సాగు చేస్తున్నామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో భాగంగా





చేపట్టిన రీ సర్వే ప్రక్రియలో నిర్దేశిత విధానాలను పాటించాలని, ఫీల్డ్ రిజిస్టర్, విలేజ్ రిజిస్టర్ లలో వివరాలు నమోదు చేస్తూ సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రీ సర్వే పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆరేపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, విచారణ కార్యక్రమాల నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని సిబ్బందికి సూచించారు. 6వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి స్వయంగా వారికి పాఠ్యాంశాలు బోధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు పట్టిక, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. నూతనంగా నిర్మించిన భవిత కేంద్రాన్ని సందర్శించి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో మండల తహశీల్దార్ సదానందం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955